## న్యాయం చేయాలంటూ రోడ్డెక్కిన విద్యార్థినీలు

**తంగళ్ళపల్లి మండలం ఇందిరమ్మ కాలనీలో ట్రైబర్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో దారుణం**

**పీఈటీని సస్పెండ్ చేయాలని ట్రైబల్ సోషల్ వెల్ఫేర్ విద్యార్థినీలు**

**500 పైగా విద్యార్థినులకు రెండు బాత్‌రూంలే ఉన్నాయి**




తంగళ్ళపల్లి, ప్రభాతవార్త: గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలోని విద్యార్థినీలు మాకు న్యాయం చేయాలంటూ ప్రధాన రహదారిపై ధర్నాకు దిగారు.

2లో...


# కరీంనగర్ వార్త




కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 13, సెప్టెంబర్ 2024 16 పేజీలు


## హుజురాబాద్‌లో .. అమానవీయం

# కెనాల్ పక్కన పసికందు





**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** పాపం పసికందు.. ఇష్టం లేకనో.. లేదా అక్రమ సంతానమో తెలిదు గానీ.. అభం శుభం తెలియని నవజాత శిశువును కేసి కెనాల్ సమీపంలో పడేశారు. ఈ అమానవీయ ఘటన హుజురాబాద్ మండలం తుమ్మనపల్లి హనుమాన్ టెంపుల్ సమీపంలోని కేసి కెనాల్ వద్ద చోటు చేసుకుంది. స్థానికులు చొక్కారెడ్డి, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తుమ్మనపల్లి గ్రామానికి చెందిన చొక్కారెడ్డి అనే రైతు తన ట్రాక్టర్ శుభ్రం చేసుకోవడానికి తుమ్మనపల్లి గ్రామ శివారులోని కేసి కెనాల్ ర్యాంపులోకి దిగాడు. ట్రాక్టర్ కడుగుతున్న సమయంలో కాలువ పక్కన గడ్డిలో పసికందు ఏడుపు వినిపించింది. వెంటనే గమనించిన రైతు చొక్కారెడ్డి పొదల వద్దకు వెళ్లి చూడగా సంచిలో మూట కట్టిన శిశువు కనిపించింది. ఆందోళన చెందుతూ రైతు చొక్కారెడ్డి గ్రామంలోకి వెళ్లి మాజీ సర్పంచ్ ప్రతాప్‌రెడ్డితో పాటు గ్రామ పెద్దలకు తెలియజేసారు. వారు హుటాహుటిన కెసి కెనాల్ వద్దకు వచ్చి శిశువును సంచితో సహా బయటకు తీసి, అప్పటికే మగ శిశువు ఏడుస్తున్నాడు. వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించారు.

2 లో..



## ఇంజక్షన్ వికటించి పసికందు మృతి



**డాక్టర్‌పై ఆవేశంతో కత్తితో దాడి చేసిన పాప తండ్రి**

**కత్తి పోట్లతో తీవ్రంగా గాయపడ్డ డాక్టర్**

**అడ్డుకున్న స్థానిక కౌన్సిలర్**

**గాయపడ్డ డాక్టర్‌ను ఆసుపత్రికి తరలింపు**

**ఆసుపత్రిలో ఫర్నిచర్ ధ్వంసం చేసిన పాప బంధువులు**

పెద్దపల్లి, ప్రభాతవార్త: ఇంజక్షన్ వికటించి ఏడు నెలల పసికందు మృతి చెందిన సంఘటన పెద్దపల్లి జిల్లా కేంద్రంలో గురువారం చోటు చేసుకుంది.

2లో...

## ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఇంటిపై దాడి

### ఉలిక్కిపడ్డ హుజురాబాద్

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: ప్రజాస్వామ్యంలో రాజకీయాలలో శాశ్వత మిత్రులు గానీ.. శాశ్వత శత్రువులు గానీ ఉండరు అంటారు. ప్రజల కోసం చట్టసభల్లో శాసనాలు చేసే ఎమ్మెల్యేలు సాటి ఎమ్మెల్యే ఇంటిపై తన అనుచరులతో దాడి చేసి, ఇంటి పరిసరాలను ధ్వంసం చేయడంతో.. హుజురాబాద్ నియోజకవర్గంలోని ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. రాజకీయాలలో ఆత్మహత్యలే ఉంటాయి కానీ.. హత్యలు ఉండవు అంటారు.. రాష్ట్రంలోని 119 స్థానాలలో హుజురాబాద్ శాసనసభ స్థానానికి ఎన్నికైన పాడి కౌశిక్‌రెడ్డి ఇంటిపై దాడి జరగడంతో గురువారం ఒక్కసారిగా నియోజకవర్గ ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు.



2లో...

# ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఇంటిపై దాడి

మొదటి పేజీ తరువాయి...

నిన్న.. మొన్నటి వరకు ఒకే రాజకీయ పార్టీలో ఉన్న శాసనసభ్యులు పార్టీలు మారినంత మాత్రాన.. శత్రువులుగా మారిపోరు.. రాజకీయాలలో ఆరోపణలు.. ప్రత్యారోపణలు, ఒకరిపై ఒకరు సునిశితమైన దుషనలు చేసుకుంటారు. తప్పు.. పట్టపగలు ఒక శాసనసభ్యుని ఇంటిపై మరో శెరిలింగంపల్లి శాసనసభ్యుడు అరికెపూడి గాంధీ తన అనుచరులతో దాడి చేసి, దుర్భాషలు ఆడుతూ ఇంటిని, ఇంటి పరిసరాలను ధ్వంసం చేయడం హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు ముక్త కంఠంతో ఖండిస్తున్నారు. మీ మధ్య ఏమైన వైరుధ్యాలు ఉంటే.. చట్టాలు, పోలీస్ స్టేషన్‌లు, న్యాయస్థానాలు ఉన్నాయి. ఒక శాసనసభ్యునిపై హత్యయత్నంలాంటి సంఘటనలకు పాల్పడడం అన్ని వర్గాల ప్రజలను దిగ్భ్రాంతికి గురిచేస్తున్నది. రాజకీయంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి తెలంగాణ భవన్‌లో ప్రెస్‌మీట్‌లో మాట్లాడిన సంభాషణలు ప్రత్యర్థులకు బాధ కల్గించవచ్చు.. అంత మాత్రాన చట్టాలను చేతిలోకి తీసుకుని, ఇంటికి వెళ్లి భౌతిక దాడులకు పాల్పడడం ఏమిటని.. హుజురాబాద్ నియోజకవర్గంలోని ప్రజాసంఘాలు, రాజకీయవర్గాలు, మేధావి వర్గాలు ప్రశ్నిస్తున్నాయి. అరికెపూడి గాంధీ ఏ రాజకీయ పార్టీలోనైన కొనసాగే హక్కు ఆయనకు ఉన్నప్పుడు ఆయన చేరిన రాజకీయ పార్టీ వేదిక నుండి కౌశిక్‌రెడ్డిపై అంతకుమించి రెట్టింపు పదజాలంతో ప్రెస్‌మీట్‌లో మాట్లాడాలే గానీ.. 118 శాసనసభ నియోజకవర్గాల ముందు హుజురాబాద్ శాసనసభ అభ్యర్థి ఇంటి మీదకు వచ్చి.. దాడులకు పాల్పడి ఇంటిని ధ్వంసం చేయడం నియోజకవర్గ ప్రజలను అవమానించడం కాదా..? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కౌశిక్‌రెడ్డికి హైద్రాబాద్ నగరంలో ఏ హాని జరిగిన హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు చూస్తు ఊరుకోబోమని ఇజ్జత్‌క సవాల్‌గా భావించి హెచ్చరిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో 1969 నుండి 2014 వరకు ఉద్యమంలో ముందు ఉండి నడిచింది. హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలే అన్న విషయం.. రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలన్నారు. పోలీసుల ముందు కౌశిక్‌రెడ్డి ఇంటిపై అరికెపూడి గాంధీ అనుచరులు ఇంటి ముందు ఉన్న గేటును ధ్వంస ం చేయడం, పూల కుండీలు, ఇంటి కిటికీల అద్దాలు ధ్వంసం చేయడం, టమాటోలు, కోడిగుడ్లు, రాళ్లు విసరడం జరుగుతుంటే పోలీసులు ప్రేక్షకపాత్ర వహించడం పట్ల సర్వత్ర నిరసన వ్యక్తం అవుతుంది. కౌశిక్‌రెడ్డి ప్రెస్‌మీట్‌లో మాట్లాడిన మాటలు పార్టీ



మారిన 10మంది ఎమ్మెల్యేల మనస్సుకు బాధ కల్గిస్తే.. శాసనసభ స్పీకర్‌తో పాటు న్యాయస్థానాలు ఉన్నాయి. వాటన్నింటిని పక్కన పెట్టి.. చట్టాన్ని చేతులోకి తీసుకుని దాడులకు పాల్పడడం హుజురాబాద్ నియోజకవర్గం ఓటర్లను విస్మయాన్ని గురిచేస్తుంది.ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ఇంటిపైన శెరిలింగంపల్లిలో ఎవరైన దాడి చేస్తే.. ఆ నియోజకవర్గ ప్రజలు ఎంత ఆందోళనకు గురవుతారో.. అదే స్థాయిలో హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు అంతకు మించి రెట్టింపు స్థాయిలో ఆందోళనకు గురవుతున్నారు. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి అరికెపూడి గాంధీకి మధ్య వ్యక్తిగతమైన కారణాలు ఉంటే.. ఎవరు పట్టించుకోరు.. మా నియోజకవర్గానికి ప్రాతినిథ్యం వహిస్తున్న శాసనసభ్యునిపై ఇంటిపై దాడి జరగడాన్ని ప్రజాస్వామ్యవాదులు, ప్రజలు, ప్రజాసంఘాలు, రాజకీయవర్గాలు, యువజన సంఘాలు తీవ్రంగా ఖండించాలని హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు రాష్ట్ర ప్రజానికానికి విజ్ఞప్తి చేస్తున్నారు. హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఇంటిపై జరిగిన దాడిపై.. సిబి, సిఐడి చేత న్యాయ విచారణ జరిపించాలని బాధ్యులైన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. నియోజకవర్గ శాసనసభ్యుని ఇంటిపై దాడి జరగడం అంటే.. రెండు లక్షల 52వేల ఓటర్ల ఇంటిపై దాడి జరగడమేనని.. దీనిని ఇజ్జత్‌క సవాల్‌గా తీసుకుంటున్నామని నియోజకవర్గ ప్రజలు తీవ్రంగా ప్రతిఘటిస్తున్నారు.





## న్యాయం చేయాలంటూ రోడ్డెక్కిన విద్యార్థినీలు

మొదటి పేజీ తరువాయి...

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం ఇందిరమ్మ కాలనీలోని ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పిఈటి జోత్స్న విద్యార్థినులు బాత్‌రూంలో స్నానం చేస్తుండగా ఇష్టానుసారంగా ఇంటర్ ఫస్టియర్ బైపిసి చదువుతున్న జ్యోతి, అశ్విని, అలేఖ్య, అర్చనలపై దాడి చేసి గాయపరిచింది. ఈ విషయమై విద్యార్థినీలకు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక గురువారం వేకువ జామున పాఠశాల గోడ దూకి సుమారు రెండు కిలోమీటర్ల వరకు విద్యార్థులు నడుచుకుంటూ వచ్చి తమ గోడును వెళ్లబుచ్చుకునేందుకు సిరిసిల్ల, సిద్దిపేట ప్రధాన రహదారిపై ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా బాధిత విద్యార్థినీలు మాట్లాడుతూ ఎలాంటి కారణం లేకుండానే బాత్ రూంలో స్నానం చేస్తున్న విద్యార్థులపై దోరు పగలగొట్టి తన మొబైల్ ఫోన్‌లో, ఫొటోలు, వీడియోలు తీస్తూ ఒక్కసారిగా విద్యార్థులపై దాడి చేసిందని తెలిపారు. గత కొద్ది రోజుల నుంచి విద్యార్థుల పట్ల అసభ్య పద జాలంతో దూషిస్తూ, తిడుతూ, కొడుతూ పిఈటి ఒక సైకోలా వ్యవహరిస్తుందని వెల్లడించారు. వెంటనే ఆ టీచర్‌ను సస్పెండ్ చేసి మళ్లీ ఏ పాఠశాలలో పని చేయకుండా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఉదయం నాలుగు గంటల నుంచి 8గంటల వరకు విద్యార్థులు ఆందోళన చేపట్టారు. సంఘటన స్థలానికి ఎంఈఓ రఘుపతి చేరుకొని విద్యార్థినీలను సముదాయించిన వినలేదు. ఈ విషయమై డిఈఓ దృష్టికి తీసుకు వెళ్లగా, ఆ టీచర్‌ను వెంటనే సస్పెండ్ చేసి ఉత్తర్వులు జారీ చేయడంతో విద్యార్థులు ఆందోళన విరమించారు. జిల్లాలో ఇలాంటి గురుకుల పాఠశాలలు ఎన్నో ఉన్నాయని, వారి సమస్యలు బయటకు రాకుండా విద్యార్థులను జైల్లో బంధించినట్లు ఉంటున్నారని, ఈ విషయం బయటకు వచ్చి ధర్నా చేసేంత వరకు అసలు గురుకులాల్లో ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొందని, వీటిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



### హుజురాబాద్‌లో.. అమానవీయం

# కెనాల్ పక్కన పసికందు

మొదటి పేజీ తరువాయి...

ఈ అమానవీయ ఘటన హుజురాబాద్ మండలం తుమ్మనపల్లి హనుమాన్ టెంపుల్ సమీపంలోని కేసి కెనాల్ వద్ద చోటు చేసుకుంది. స్థానికులు చొక్కారెడ్డి, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తుమ్మనపల్లి గ్రామానికి చెందిన చొక్కారెడ్డి అనే రైతు తన ట్రాక్టర్ శుభ్రం చేసుకోవడానికి తుమ్మనపల్లి గ్రామ శివారులోని కేసి కెనాల్ ర్యాంపులోకి దిగాడు. ట్రాక్టర్ కడుగుతున్న సమయంలో కాలువ పక్కన గడ్డిలో పసికందు ఏడుపు వినిపించింది. వెంటనే గమనించిన రైతు చొక్కారెడ్డి పొదల వద్దకు వెళ్లి చూడగా సంచిలో మూట కట్టిన శిశువు కనిపించింది. ఆందోళన చెందుతూ రైతు చొక్కారెడ్డి గ్రామంలోకి వెళ్లి మాజీ సర్పంచ్ ప్రతాప్‌రెడ్డితో పాటు గ్రామ పెద్దలకు తెలియజేసారు. వారు హుటాహుటిన కెసి కెనాల్ వద్దకు వచ్చి శిశువును సంచితో సహ బయటకు తీసి, అప్పటికే మగ శిశువు ఏడుస్తున్నాడు. వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న స్థానిక సిఐ తిరుమల్ గౌడ్ సంఘటన స్థలానికి చేరుకుని పాపను తన కారులో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స చేసిన డాక్టర్లు శిశువు ఆరోగ్యంగానే ఉందని, దూరం నుంచి విసిరివేయడం వల్ల గడ్డిపై పడడంతో కొన్ని గాయాలు అయ్యాయని వైద్యులు శ్రీకాంత్ తెలిపారు. శిశువు పుట్టి సుమారు నాలుగు నుంచి ఐదు రోజులు అవుతుందని వైద్యులు తెలిపారు. ప్రథమ చికిత్స



అనంతరం శిశువును ఐసియులో ఉంచి చికిత్స అందిస్తున్నారు. ఎసిపి శ్రీనివాస్‌జీ సైతం ఆసుపత్రిని సందర్శించి శిశువు యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఐసిడిఎస్ అధికారులు శిశువును తీసుకుని కరీంనగర్‌లోని మాతా శిశు సంరక్షణ కేంద్రం పరిదిలోని శిశు విహార్‌కు చేర్పనున్నట్లు సిడిపిఓ సుగుణ తెలిపారు. శిశువులు అవసరం లేని వాళ్లు శిశువులను చెత్తకుప్పల్లో, రహదారుల పక్కన, కెనాల్ పక్కన వదిలేసి మాతృత్వానికి మచ్చ తీసుకురావడం సరైంది కాదని, అక్కడికి వచ్చిన పలువురు పేర్కొంటున్నారు. శిశువును పడేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు వారు తెలిపారు.

# ఇంజక్షన్ వికటించి పసి కందు మృతి

మొదటి పేజీ తరువాయి...

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని చింతలవాడకు చెందిన రేష్మ ఖదీర్ దంపతుల 7 నెలల పసి కందు నబియా జ్వరంతో బాధ పడుతుండగా గత మూడు రోజుల క్రితం స్థానిక సిదా ర్థ పిల్లల ఆసుపత్రిలో చేర్పించి వైద్యం అందించారు. అయితే మూడు రోజుల క్రితం ఆ పసికందును వైద్యులు డిశ్చార్జ్ చేశారు. అంతేగాకుండా జ్వరం తగ్గే వరకు రోజూ వచ్చి ఇంజక్షన్ తీసుకోవాలని వైద్యుల సూచనలు చేశారు. ఈ మేరకు గత రెండు రోజులుగా పాపకు ఆమె తల్లిదండ్రులు ఆసుపత్రిలో ఇంజక్షన్ వేయిస్తున్నారు. గురువారం కూడా అదే మాదిరిగా ఇంజక్షన్ వేయించేందుకు పసి కందును ఆసుపత్రికి తీసుకు రాగా, ఈ క్రమంలో అక్కడి డ్యూటీ నర్స్ పాపకు ఇంజక్షన్ వేసింది. అప్పటి వరకు బాగానే ఉన్న తమ పాప పరిస్థితి విషమించిందని వైద్యులకు తెలియజేయడంతో వారు కరీంనగర్ ఆసుపత్రికి వెళ్లాలని సూచించారు. దీంతో పాపను కరీంనగర్ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఈ క్రమంలో చికిత్స అందిస్తుండగా పాప మృతి చెందింది. విషయాన్ని రేష్మ ఖదీర్‌కు తెలియజేయడంతో తన పాప చావుకు సిద్ధార్థ ఆసుపత్రి డాక్టర్ కారణమని ఆవేశంతో తన వెంట కత్తిని తీసుకెళ్లి సిద్ధార్థ ఆసుపత్రి డాక్టర్ రాజేష్‌పై దాడి చేసేందుకు యత్నించాడు. ఈక్రమంలో సదరు డాక్టర్ తప్పించుకొని ఆసుపత్రి నుంచి బయటకు పరుగు పెట్టగా, ఖదీర్ అతని వెంబడించి, డాక్టర్‌ను కత్తితో గాయపరిచాడు. సదరు డాక్టర్ శరీరంపై నాలుగు చోట్ల కత్తి గాయాలు అయ్యాయి. దీంతో అక్కడే ఉన్న కౌన్సెలర్ మహంత కృష్ణ గాయపడ్డ సదరు డాక్టర్‌ను అక క్కడి నుంచి తప్పించి ఆసుపత్రికి తరలించాడు. అయితే అప్పటికే పాప బంధువులు ఆసుపత్రికి వెళ్లి అందులోని ఫర్నిచర్ తీవ్రంగా ధ్వంసం చేశారు. ఈ విషయం తెలుసుకున్న పెద్దపల్లి గజ్జి కృష్ణ, పెద్దపల్లి సిఐ కొండపాక ప్రవీణ్ కుమార్ హుటాహుటిన సిబ్బందితో వెళ్లి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకుండా పోలీసులచే మోహరించారు. విషయాన్ని రామగుండం కమిషనర్ ఎం.శ్రీనివాస్‌కు తెలియజేయగా, సిపి, పెద్దపల్లి డిసిపి చేతన అక్కడికి చేరుకొని సంఘటనపై అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలో చోటు చేసుకోకుండా గోదావరిఖని ఎసిపి మడత రమేష్, గోదావరిఖని వన్‌టౌన్ సిఐ ఇంద్ర సేనా రెడ్డి, సుల్తానాబాద్ సిఐ సుబ్బా రెడ్డి, ట్రాఫిక్ సిఐ బి.అనిల్ కుమార్, ఎస్‌ఐలతో మరింత పోలీసు బలగాలచే మోహరింపజేశారు.



ఈ సంఘటనతో కాగా ఆసుపత్రి వద్ద రెండు గంట పాటు తీవ్ర ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. విషయం తెలుసున్న ఐఎంఎ జిల్లా అధ్యక్షులు రేగళ్ల రమాకాంత్, ప్రధాన కార్యదర్శి ప్రణీత్, జిల్లా డాక్టర్లు అక్కడికి చేరుకొని సంఘటనను తీవ్రంగా ఖండించారు. ఈ విషయంపై కలెక్టర్, రామగుండం సిపికి మెమోరండం సమర్పించి, డాక్టర్‌పై దాడి చేసి గాయపరిచిన వ్యక్తిని అరెస్ట్ చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడారు. ఈ సంఘటనతో జిల్లా వ్యాప్తంగా వైద్య సేవలను నిలిపివేస్తున్న ఐఎంఎ జిల్లా అధ్యక్షులు రేగళ్ల రమాకాంత్, ప్రధాన కార్యదర్శి ప్రణీత్‌లు ప్రకటించారు. రాత్రి వరకూ కూడా పరిస్థితి అక్కడ ఉద్రిక్తతంగానే ఉంది.



# సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి

**- ఎన్‌సిపి జిల్లా అధ్యక్షుడు**

**గోలివాడ ప్రసన్న కుమార్**

గోదావరిఖని, ప్రభాతవార్త.




ఎన్నికల ముందు సింగరేణిలో పని చేస్తున్న కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు నిలబెట్టుకోవాలని నేషలిస్ట్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గోలివాడ ప్రసన్న కుమార్ డిమాండ్ చేశారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముందుగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్ ఇచ్చిన హామీలను వీడియో ద్వారా ప్రదర్శించారు. అనంతరం మాట్లాడుతూ లక్ష మందికి పైగా కార్మికుడు సింగరేణిలో రిటైర్డు అయి చాలీచాలని పెన్షనతో దీనావస్థలో జీవనం కొనసాగిస్తున్నారని, 300 రూపాయల నుంచి 1000 రూపాయల పెన్షన్ అందుకునే కార్మికులు, వారిపై ఆధారపడ్డ కుటుంబాలు ఉన్నాయని, ప్రస్తుతం 70, 75 సంవత్సరాల వయస్సులో కుటుంబ పోషణ కోసం కూలీ పనులకు, ఏదైనా దుకాణాలలో పని వాళ్లుగా పని చేస్తున్నారని, పెరిగిన ధరలకు అనుగుణంగా వారికి కనీస పెన్షన్ 18వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. 20వేల మంది పైచిలుకు మారుపేర్లతో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని, వైద్య సదుపాయాలు పొందడానికి, పెన్షన్లు తీసుకునేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారసత్వ ఉద్యోగాల కోసం తీవ్ర నష్టం జరుగుతుందని, ఇప్పటికైనా కార్మికుల మారుపేర్ల సమస్యను పరిష్కరించాలని అన్నారు. అదేవిధంగా కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం సింగరేణి సంఘటిత, అసంఘటిత కార్మికుల సమస్యలను రాష్ట్ర సిఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని జనక్ ప్రసాద్‌కు గోలివాడ ప్రసన్న కుమార్ పత్రికా ముఖంగా బహిరంగ లేఖను విడుదల చేశారు. ఈ సమావేశంలో నాయకులు చెన్నూరి నాగరాజు, నాగుల శివ కుమార్, మెలుగూరి మహేష్, కుమ్మరి నాగార్జున, అక్కపల్లి చంద్రశేఖర్, ఆజాద్, పొడిశెట్టి మణిదీప్, గోలివాడ సరిత, గుంటి విజయ లక్ష్మి, బద్రి లక్ష్మి, మామిడిపల్లి రాజేశ్వరి, ఇరుకుల్ల లక్ష్మి, కాంపల్లి శంకరమ్మ, దానవేన రమ తదితరులున్నారు.

# రాహుల్ గాంధీ దేశ వ్యతిరేక వ్యాఖ్యలపై భగ్గుమన్న బిజెపి

**- విదేశాల్లో దేశ ప్రతిష్టను**

**మంటగలుపుతున్న కాంగ్రెస్**

**- రాహుల్ గాంధీ తీరుకు నిరసనగా**

**ఆందోళన**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

విలాసాల కోసం విదేశీ పర్యటనలు చేసిన ప్రతీ సారి దేశంపై విద్వేషం వెళ్లగక్కుతున్న రాహుల్ గాంధీకి తగిన గుణపాఠం చెప్తామని బిజెపి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోడీపై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ గురువారం కమాన్ చౌరస్తా వద్ద ఆందోళన చేపట్టి, రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. బిజెపి పట్టణ అధ్యక్షుడు కావేటి రాజగోపాల్ ఆధ్వర్యంలో జరిగిన ఆందోళనలో పలువురు నాయకులు మాట్లాడుతూ దేశంపై, ప్రధానిపై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు తెలిపారు. విదేశాల్లో దేశ ప్రతిష్టను కాంగ్రెస్ మంటగలుపుతున్నదని మండిపడ్డారు. దేశ ప్రజలకు రాహుల్ గాంధీ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేయడానికి యత్నించిన బిజెపి శ్రేణులను పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులు, కార్యకర్తలకు మధ్య కొంత సేపు వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ కార్యక్రమంలో నాయకులు శిలారపు పర్వతాలు, తంగెడ



రాజేశ్వర రావు, పోల్సాని సంపత్ రావు, శంకర్, ఎర్రోళ్ల శ్రీకాంత్, కోదాటి రమణా రావు, వెల్పుల రాజన్న, కారంగుల శ్రీనివాస్, గుడ్ల సతీష్, వెల్పుల రమేష్, శ్రీధర్, వంశీకృష్ణ, గాదాసి సతీష్, పెర్క సాగర్ తదితరులున్నారు.

# పొలాసలో గొర్రెల మేకల సర్వే

జగిత్యాల అగ్రికల్చర్, ప్రభాతవార్త :



పశువైద్య పశు సంవర్ధక శాఖ ఉన్నత అధికారుల ఆధ్వర్యంలో భారత పశుధాన్ యాప్ ద్వారా గొర్రెల మేకల సర్వే చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామంలో గురువారం వెటర్నరీ లైవ్‌స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్ గొర్రె మేకల వివరాలను సర్వే చేసి యాదవ రైతు సమాచారంతో పాటు గొర్రె పొట్టేలు చెవిపోగుతో సహ ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. గ్రామంలో మొత్తం 14 మంది యాదవ రైతుల 1690 గొర్రెలు 384 మేకలు ఉన్నట్లు గుర్తించారు.

# సినీ నిర్మాతగా మారిన జగిత్యాల వాసని తోడేటి శ్రీకాంత్

జగిత్యాల అర్బన్, ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణానికి చెందిన తోడేటి శ్రీకాంత్ వరసిద్ది వినాయక మూవీస్ సంస్థను స్థాపించి కరెన్సీ నోటు టైటిల్ పోస్టర్‌ను తెలుగు ఫిలిం యాక్టర్ బాబు మోహన్ గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నిర్మాత డా. తోడేటి శ్రీకాంత్‌గౌడ్, దర్శకులు రేలంగి నరసింహారావు, క్రేజీ క్రిష్ టిటిడిపి సీనియర్ నాయకులు, కుర్రా మహేష్‌కుమార్‌చౌదరి, టిజెఎస్ శేర్లింగపల్లి అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జీ డి.ఇమామ్ హుస్సేన్, టిబిజెపి మైనార్టీ మోర్చా అధికార ప్రతినిధి జూలీ బెన్నాల, తెలుగు వెలుగు ఎడిటర్ అనిల్‌రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, సురేష్‌కుమార్, ప్రభు, విజయ్, చిత్ర ఎడిటర్, గుర్రపు విజయ్‌కుమార్, విజన్ స్టూడియోస్ ఎండి రమేష్, పాల్గొన్నారు.

# కొండగట్టులో యాచకురాలి సొమ్ము సంచి ఎత్తుకెళ్లిన కోతి

**-రికవరీ చేసి అప్పగించిన పోలీసులు**

మల్యాల, ప్రభాతవార్త :



కోతి చేసిన చేష్టలు తదుపరి క్రమాన్ని సిసి కెమెరాలు పట్టించాయి. ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీఆంజనేయస్వామి ఆలయంలో కమాన్పూర్ మండలానికి చెందిన వేల్పుల పద్మ తన ఆరోగ్యం బాగుపడాలని గత 35 ఏళ్ల క్రితం వచ్చి అక్కడే యాచకురాలుగా కొనసాగుతుంది. అయితే గురువారం విచిత్రమైన సంఘటన ఎదుర్కొంది. పద్మ తను ఉంటున్న స్థలంలో కోతి వచ్చి ఆమె గత కొన్నాళ్లుగా పోగుచేసుకున్న సొమ్ము సంచిని ఎత్తుకెళ్లింది. ఈ విషయాన్ని సాయంత్రం అక్కడే అవుట్ పోస్ట్ ఎఎస్ఐ రమణారెడ్డి దృష్టికి తీసుకురాగా ఆయన వెంటనే సిసి పుటేజ్‌లను పరిశీలించగా కోతి వదేసిన అట్టి సొమ్ము సంచి పాత రామాలయం సమీపంలో రవి అనే మరో యాచకుడికి దొరికింది. విషయాన్ని పూర్తిస్థాయిలో విచారణ సాక్షాదారాలు సేకరించిన అవుట్ పోస్ట్ ఎఎస్ఐ రమణారెడ్డి సదరు వ్యక్తిని పిలిపించి అట్టి సొమ్ము రూ.41 వేల 170 లను స్వాధీనం చేసుకొని, యాచకురాలైన పద్మకు పిలిపించి అందజేశారు. కోతి ఎత్తుకెళ్లిన సొమ్మును గుర్తించి అప్పగించడం పట్ల కేసే రమణారెడ్డి, హోంగార్డు వెంకటేష్‌తో పాటు సిబ్బందిని పలువురు ప్రశంసించారు.

# నేరాలు-దారుణాలు

## వృద్ధుని ఆత్మహత్య

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం రామకృష్ణాపూర్ గ్రామానికి చెందిన బొబ్బల మోహన్ రెడ్డి (82) అను అతడు ఇంటిలో గురువారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుని భార్య 9 నెలల క్రితం చనిపోయింది. అప్పటి నుండి ఒంటరి తనం భరించలేక, నేను కూడా చనిపోతే బాగుండనని, ఎవరికి భారం కాకూడదని జీవితం పై విరక్తి చెంది తన ఇంటిలోనే ఉరి వేసుకోని మృతి చెందారు. మృతుని మూడవ కుమారుడు అశోక్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు కుమారుడు అశోక్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తోట తిరుపతి తెలిపారు.

## మోటార్ వైర్ ను దొంగలించిన దుండగులు

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలం కనగర్తి గ్రామంలోని మానేరు వాగు ప్రాంతంలో రైతుల పంట పొలాల మోటార్ వైర్లను గుర్తు తెలియని దుండగులు దొంగలించారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మోటార్ కు వైర్లు లేకపోవడంతో రైతుల పంట పొలాలకు సాగు నీరు కొరకు ఇబ్బంది కలుగుతుందన్నారు. ఇందులో ఆరుగురు రైతుల మోటార్ల వైర్లు దొంగలించారని, ఆ మోటార్ల వైర్ల విలువ దాదాపు 20వేలు ఉంటుందన్నారు. రైతుల మోటార్ వైర్ ను గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించిన సమాచారం పోత్కపల్లి ఎస్ఐ కి తెలుపగా వైర్ దొంగలించిన ప్రదేశానికి పోలీసులు వచ్చి పరిశీలించి రైతులు జాగ్రత్తగా ఉండాలని అలాగే దొంగలించిన వ్యక్తులను పట్టుకోని తగిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పోలీసుల వెంట రైతులు ఆరెల్లి మొండయ్య, ఎండి. ఉస్మాన్, భాషుమియ, రఫీ, రైతులు ఉన్నారు.

## గంజాయి విక్రయిస్తున్న యువకుల అరెస్ట్

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణానికి చెందిన గంజాయి విక్రేతను అరెస్ట్ చేసినట్లు మెట్‌పల్లి డీఎస్పీ ఉమామహేశ్వర్‌రావు తెలిపారు. ఆయన వివరాల ప్రకారం పట్టణంలోని అల్లమయ్యగుట్ట ప్రాంతానికి చెందిన గందం అనీల్ (19) అనే యువకుడు, 16సంవత్సరాలు గల మరో మైనర్ బాలుడు చెడు వ్యసనాలకు అలవాటు పడి మహారాష్ట్రంలోని నాందేడ్ ప్రాంతానికి చెందిన ఒక యువకుని వద్ద నుండి తక్కువ ధరకు అక్కడి నుండి గంజాయి తెచ్చుకొని కథలాపూర్, వేములవాడ మండలాల్లోని యువతకు గంజాయి ఎక్కువ ధరకు గత రెండు నెలల నుండి అమ్ముకూరు జరుపుతున్నారన్నారు. ఈ క్రమంలో గత మూడు రోజుల క్రితం వీరిద్దరూ నాందేడ్ వెళ్లి అక్కడి నుండి గంజాయిని తీసుకొని వచ్చి అట్టి గంజాయిని టీవీఎస్ ఎక్స్ఎల్ ద్విచక్ర వాహనంపై అమ్మడానికి కథలాపూర్ మండలం వైపు వెళ్తున్నారు. నమ్మదగిన సమాచారం మేరకు కోరుట్ల శివారులోని కేదార్ గార్డెన్ వద్ద ఎస్సై శ్వేత, సిబ్బంది వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 360గ్రాముల గంజాయి, ద్విచక్రవాహనం, రెండు సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకొని వీరిలో ఒకరిని కోర్టులో హాజరుపరుచగా, మైనర్ బాలుడిని జువేనల్ హోంకు పంపించినట్లు వివరించారు. జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ ఆదేశాల మేరకు డీఎస్పీ మెట్‌పల్లి ఉమామహేశ్వర్‌రావు పర్యవేక్షణలో సీఐ సురేష్‌బాబు, ఎస్సైలు శ్రీకాంత్, శ్వేత, సిబ్బంది జి. శ్రీనివాస్, కె.శ్రీనివాస్, సాగర్‌లను డీఎస్పీ ఉమామహేశ్వర్‌రావు అభినందించారు.

# అంగన్వాడీ కేంద్రంలో పోషణమాసం కార్యక్రమం

జగిత్యాల రూరల్, ప్రభాతవార్త :

జగిత్యాల మండలం రూరల్ గ్రామం పోరండ్లలో రెండవ అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గురువారం పోషణమాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రీస్కూల్ పిల్లలతో చిత్రాలను చూపించడం కథలు చెప్పించడం బొమ్మలు వేయించడంపై పిల్లలకు అవగాహన కల్పించారు. పిల్లల తల్లులకు పిల్లల పెరుగుదలకు దోహదపడే బాలమృతం పోషకాహారంపై అవగాహన కల్పించడం జరిగింది. పిల్లలు పోషకాహారం సేవించేటప్పుడు శుభ్రత ప్రమాణాలు పాటించాలని పిల్లలకు తల్లిదండ్రులకు తెలియజేశారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మి, అంగన్వాడీ టీచర్లు ఆయాలు తల్లులు పాల్గొన్నారు.



# ఎస్‌జీఎఫ్ పోటీల్లో సత్తా చాటిన కోరుట్ల పబ్లిక్ స్కూల్ విద్యార్థులు

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కోరుట్ల మండల స్థాయిలో స్థానిక కళాశాల మైదానంలో నిర్వహించిన వివిధ స్పోర్ట్స్ ఖోఖో, కరాటే, అథ్లెటిక్స్‌లో కోరుట్ల పబ్లిక్ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు. వీరిలో 17సంవత్సరాల విభాగంలో 15వందల మీటర్ గర్ల్స్ రన్నింగ్ విభాగంలో 8వ తరగతి విద్యార్థిని డి.మానస మొదటి బహుమతి, గోల్డ్ మెడల్, 14ఇయర్స్ 4వందల మీటర్స్ రన్నింగ్ బాయ్స్ విభాగంలో 9వ తరగతి విద్యార్థి గీతేష్ సోని రెండవ బహుమతితో సిల్వర్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గుజ్జేటి వెంకటేష్ మాట్లాడుతూ కేపీఎస్ విద్యార్థులు అకాడెమిక్స్‌తో పాటూ ఆల్ రౌండ్ యాక్టివిటీస్‌లో ప్రతిభ కనబర్చడం, మెడల్స్ సాధించడం గర్వంగా ఉందని, ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పీఈటీ శంకర్, అధ్యాపకులు వనితలు అభినందించారు.

**రాయికల్‌లో...**



రాయికల్ : పట్టణంలో నిర్వహించిన మండల స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీల్లో మహాత్మ జ్యోతి బాపూలే గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రతిభ కబనర్చారు. కబాడ్డీ, ఖోఖో, వాలీబాల్‌లో ఏకంగా 22మంది విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ, ఏటీపీ విజయేందర్, పీఈటీ రాజ్‌కుమార్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# కోరుట్ల వార్త



## కార్మికులపై శ్రమ దోపిడి అరికట్టాలి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త




బీడీ యాజమాన్యులు కార్మికుల శ్రమ దోపిడిని అరికట్టాలని ప్రభుత్వ కార్మిక శాఖ అధికారులకు బీడీ కార్మిక సంఘం సంఘ నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశాయి బీడీ బ్రదర్స్ లిమిటెడ్ బీడీ ఫ్యాక్టరీలో కోరుట్ల రేంజ్ పరిధిలో కోరుట్ల, రాయికల్, మన్నెగూడెం, తాండ్రియాల, మేడిపల్లి సెంటర్లు ముఖ్య కేంద్రాలుగా ఉన్నాయని, పలు గ్రామాల్లో 3వందల బ్రాంచ్‌ల్లో 12వేల మంది నిరక్షరాస్యులైన బీడీ కార్మికులు బీడీలుచుట్టుతూ కుటుంబ పోషణ గడుపుతున్నారన్నారు. బీడీ టేకేదారుల వద్ద చెల్లించే 22రూపాయాలు కమీషన్ నుండి 9రూపాయిలు బీడీ యాజమాన్యం కోత విధిస్తుందని, ఈ విధానం వల్ల బీడీ కార్మికులపై పరోక్షంగా బీడీలు ఎక్కువ మొత్తం కోత విధించటతో కార్మికులు నష్టపోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీడీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షురాలు కొక్కుల శాంత, ఎండి.మౌలానా, ముక్రం, ఉస్మాన్, రాధలు పాల్గొన్నారు.

## భీమునిదుబ్బ-3లో పోషణ మాసం

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని భీమునిదుబ్బ-3లోని అంగన్‌వాడీ సెంటర్‌లో పోషణమాసం కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు, బాలింతలు, కిశోర బాలికలకు, తల్లులు, పిల్లలకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. కిశోర బాలికలకు రక్తహీనత, సామ్, మామ్ పిల్లల గురించి వివరించారు. ప్రతి నెల ఎత్తులు, బరువులు, జబ్బా కొలతలు చూసుకోవాలన్నారు. ప్రీప్రైమరీ స్కూల్ కార్యక్రమాలపై ప్రదర్శనలు ఏర్పాటు చేసిన గర్భిణీలు, బాలింతలకు అవగాహన కల్పించారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు, పిల్లలకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ మణెమ్మ, సూపర్‌వైజర్ భారతి, అంగన్‌వాడీలు పోతుగంటి పద్మ, శీలం హిమగిరి, రేంజర్ల కళ్యాణి, గర్భిణీలు, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్షలపై అవగాహన

కథలాపూర్, ప్రభాతవార్త



మండలంలోని సిరికొండ గ్రామంల్లోని జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు పరీక్షలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ పి.సింధూజ మాట్లాడుతూ విద్యార్థులకు పరీక్షలు రాగానే ఎలాంటి ఒత్తిడిలకు గురికావద్దని, ఆందోళన చెందకుండా కష్టపడి ఇష్టంగా చదివితే మంచి ఫలితాలు సాధిస్తారని సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఇంటితో పాటూ పరిసర ప్రాంతాలను శుభ్రం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు తిరుమల శ్రీధర్, ఎఎన్ఎం మంజుల, ఎంఎల్‌హెచ్‌పీ మమత, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు వనతడుపుల రవి, చంద్రశేఖర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

మేడిపల్లి, ప్రభాతవార్త



ఆహారం, ఆరోగ్యం దేశ సౌభాగ్యం అనే నినాదంతో కేంద్ర ప్రభుత్వం చేపట్టినటువంటి పోషణ మాసం కార్యక్రమంలో మండల కేంద్రంలోని అంగన్‌వాడీ సెంటర్‌లో సీడీపీఓ మమత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రత్యక్ష ప్రదర్శనలో ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, గ్రామీణ ప్రాంతాల్లో లభించే చిరుధాన్యాలు, గింజ ధాన్యాలలో ఎక్కువ పోషకాలు ఉంటాయన్నారు. ముర్రు పాల ప్రాముఖ్యత, కేవలం తల్లిపాలు ఆరు నెలల వరకు, ఆ తర్వాత అనుబంధ పోషక ఆహారంతో పాటూ తల్లిపాలు పట్టాలన్నారు. ప్రతి నెల పిల్లల బరువు తీసి వయస్సు తగ్గ బరువు, ఎత్తుకు తగిన బరువు గుర్తించి వారికి ఆకలి పరీక్షలు నిర్వహించి ఆరోగ్య పరీక్షలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ నీరజ, సూపర్‌వైజర్ భాగ్యలక్ష్మీ, సైనిమాత్య, సీహెచ్ఓ, కార్యదర్శి, ఎఎన్ఎంస్, అంగన్‌వాడీలు, ఆయాలు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## బండపల్లిలో గణనాథునికి పూజలు

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథునికి గురువారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అర్చకులు కొడమగుళ్ల శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యంలో ప్రతి రోజూ పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గణేష్ మండపం వద్ద ఇదే గ్రామానికి చెందిన ఫర్టిలైజర్ యాజమాని గడ్డం రాంరెడ్డి రేణుక దంపతులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గడ్డం లక్ష్మారెడ్డి, కరుణాకర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, ముస్కు మల్లారెడ్డి, లచ్చిరెడ్డితోపాటు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణి

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



కోరుట్ల మండలంలోని నాగులపేట, గుమ్లాపూర్, మోహన్‌రావుపేట, చిన్నమెట్‌పల్లి, పైడిమడుగు, అయిలాపూర్, గ్రామాల్లో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కళ్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారుల ఇంటింట వెళ్ళి పంపిణి చేశారు. మండల లబ్ధిదారులకు అందజేసిన మొత్తం రూ.తొమ్మిది లక్షల ఒక వెయ్యినలభై నాలుగు రూపాయల చెక్కులను పంపిణి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేష్, మాజీ రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు చీటి వెంకట్రావ్, మాజీ ఎంపీపీ తోట నారాయణ, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, పీఏసీఎస్ చైర్మెన్లు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నవరాత్రోత్సవాలు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని ఆయా గ్రామాల్లో వినాయక నవరాత్సోవాలు భాగంగా అంబేద్కర్ మహిళ సంఘం అధ్వర్యంలో ప్రత్యేక పూజలు అన్నదానం చేశారు. చిన్నమెట్‌పల్లి గ్రామంలో చైతన్య యూత్ అధ్వర్యంలో కుంకుమ పూజ, దీపోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కృష్ణారెడ్డి, కొంతం రాజం, ఏలేటి మహి పాల్‌రెడ్డి, తిరుమల గంగాధర్, సత్యనారాయణ, ఒరుగంటి శ్రీనివాస్, మరిపెల్లి నరేష్, మరిపెల్లి శేఖర్, పొన్నం ప్రసాద్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## పలు వినాయక మండపాల వద్ద అన్నదానాలు

కోరుట్ల, ప్రభాతవార్త

వినాయక నవరాత్రోత్సవాల్లో భాగంగా పట్టణంలోని పలు వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలు, సత్యనారాయణ స్వామి వ్రతాలు, అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. పట్టణంలోని 1వ వార్డులోని ఆనంద్‌నగర్‌లో యువగర్జన యూత్, 3వ వార్డులోని సంజీవయ్యనగర్‌లో వినాయకుల మండపాలవద్ద ఆయా వార్డుల కౌన్సిలర్ల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పట్టణ, మండలాధ్యక్షుడు తిరుమల గంగాధర్, కొంతం రాజం, నాయకులు అన్నం అనీల్, బలిజ రాజరెడ్డి, సంగ లింగం, కౌన్సిలర్లు గుండోజి శ్రీనివాస్, మోర్తాడ్ లక్ష్మీనారాయణలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాలను అందరూ సంతోషంగా జరుపుకోవాలని, హిందూ ధర్మం ప్రకారం గణనాథున్ని మొదటగా పూజించుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గణేష్ మండపాల నిర్వాహకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



# ఆటపాటల విద్యతో పిల్లల్లో నైపుణ్య వికాసం

**జగిత్యాల అర్బన్ సూపర్వైజర్ కవిత రాణి**



జగిత్యాల టౌన్,ప్రభాతవార్త : అంగన్వాడీ కేంద్రాలలో అందించే ఆటపాటల విద్యతో పిల్లల్లో నైపుణ్యం వికసిస్తుందని జగిత్యాల అర్బన్ సూపర్వైజర్ కవిత రాణి అన్నారు.పట్టణంలోని 37వ వార్డు ,కృష్ణనగర్ అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసాన్ని పురస్కరించుకొని గురువారం వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహించారు.పిల్లలతో కథ చెప్పించడం,అక్షరాలను,సంఖ్యలను గుర్తించడం,పాటలు పాడించడం లాంటి కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా సూపర్వైజర్ కవితారాణి మాట్లాడుతూ మూడు నెలల నుండి ఆరు సంవత్సరాల లోపు పిల్లలను తప్పనిసరిగా అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని సూచించారు.అంగన్వాడీ కేంద్రాల్లో కొత్త కరిక్యులం ప్రకారం ఆటపాటలతో కూడిన పూర్వ ప్రాథమిక విద్యను అందిస్తామని తెలిపారు.పిల్లల్లో మానసిక శారీరక ఎదుగుదలకు అంగన్వాడీ కేంద్రాలలో బోధించే విద్య ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారంతోపిల్లలు,తల్లులు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు.ప్రతి ఒక్కరు తమ పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు తప్పనిసరిగా పంపించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సౌజన్య, పవిత్ర,ఎఎన్ఎం పద్మ,ఆశవర్కర్ వసంత తదితరులు పాల్గొన్నారు.

---

# ల్యాబ్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు వెయిటేజుపై క్లారిటీ ఇవ్వాలి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం 1271 ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులకు నోటిఫికేషన్ వేసిందని నోటిఫికేషన్లో ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు వెయిటేజుపై ప్రభుత్వ క్లారిటీ ఇవ్వాలని తెలంగాణ ఎన్హెచ్ఎం ల్యాబ్ టెక్నీషియన్ రాష్ట్ర అధ్యక్షులు కవ్వ లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు.ప్రభుత్వం నోటిఫికేషన్ వేసినందుకు లక్ష్మారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.జగిత్యాలలో గురువారం ప్రకట చేశారు.ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి చెప్పిన విధంగా నోటిఫికేషన్లో చాలా అవకతవకలు ఉన్నాయని,ముఖ్యంగా ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు వెయిటేజ్ ఇవ్వడంపై ఖచ్చితమైన క్లారిటీ లేదని చెబుతూ ఏజెన్సీల ద్వారా ఇష్టానుసారంగా సర్వీస్ సర్టిఫికేట్స్ ఉద్యోగులు తెచ్చుకుంటారని విమ ర్శించారు.కాంట్రాక్టు ఉద్యో గులు ప్రభుత్వ అధికారుల వద్ద ఎక్స్పీరియన్స్ సర్టిఫికేట్ తీసుకువ స్తున్నారని,ఇలా ఏజెన్సీల ద్వారా తేవడం వల్ల గత 25 సంవత్సరాల నుంచి కాంట్రాక్టులో పనిచేస్తున్న ఉద్యోగులము చాలా నష్టపోతున్నామని ఆయన వాపోయారు.గత ప్రభుత్వం



ఎఎన్ఎంలకు సంబంధించిన నోటిఫికేషన్లో వెయిటేజ్ మార్కులు 30 ఇవ్వగా దానికి సమాన క్యాడర్ అయిన ల్యాబ్ టెక్నీషియన్ల నోటిఫికేషన్లో మాత్రం 20 మార్కులు వేయడం సబబు కాదని ఆవేదన వ్యక్తం చేశారు.అధికారులు నోటి ఫికేషన్లు పరిశీలించి వెయిటేజ్ ఇవ్వాలని లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు.లేదంటే నోటిఫికేషన్పై కోర్టును ఆశ్రయిస్తానని హెచ్చరించారు.

---

# పెన్షనర్ల సమస్యలపై రాజీలేని పోరాటం

**టిపెన్షనర్స్ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య**

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



పెన్షనర్ల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య అన్నారు.గురువారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని టిఎన్జీవోల సంఘ భవన్లో టిపెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జిల్లాస్థాయి పెన్షనర్ల సమావేశంలో మాట్లాడుతూ పదేళ్లుగా పెండింగ్లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం టీ ఉద్యోగుల జెఎసి అనుబంధ సంఘంగా కలిసికట్టుగా ఉద్యమిస్తామ న్నారు.గత ప్రభుత్వం ఉద్యోగుల,పెన్షనర్ల స్నేహపూర్వక ప్రభుత్వమని చెప్పుకొని ఉద్యోగుల,పెన్షనర్ల సంఘాలను నిర్వీర్యం చేయాలని చూసిందని కేవలం పెన్షన్ పైనే జీవిస్తున్న పెన్షనర్లకు సైతం ప్రతి నెలా పెన్షన్ సకాలంలో ఇవ్వకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు పడ్డామన్నారు.క్రొత్త ప్రభుత్వం ఒకటో తేదీనే పెన్షన్లు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు.5 పెండింగ్ డిఎలు,పిఆర్సి ఫిట్మెంట్ 51 శాతం ఇవ్వాలని,కమ్యూటేషన్ 15 సంవత్సరాల నుండి 12 సంవత్సరాలకు కుదించాలని అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత వైద్య సేవలు అందించాలని మార్కెటింగ్, దేవాదాయ,గ్రంథాలయ,ఆటామనస్ బాడీ పెన్షనర్లకు ఈహెచ్ఎస్ సౌకర్యాలు కల్పించాలని పెన్షనర్లకు ప్రత్యేక డైరెక్టరేట్ తదితర సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం పాత పెన్షన్ పునరుద్ధరణకు పెన్షనర్లకు ఆదాయపు పన్ను రద్దుకు కేంద్ర ప్రభుత్వం చొరవ చూపాలన్నారు.ఈ మేరకు అధ్యక్షుడు హరి అశోక్కుమార్ అధ్యక్షతన జిల్లా మండల కమిటీలు తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు.ఈ కార్యక్రమంలో టిఉద్యోగుల జెఎసి నాయకులు,సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ నాయకులు ఉన్నారు.

---

# పెండింగ్ డిఎలను మంజూరు చేయాలి

**తపస్ జిల్లా అధ్యక్షుడు దేవయ్య**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయులకు పెండింగ్ కరువు భత్యాలను మంజూరు చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు బోనగిరి దేవయ్య కోరారు.గురువారం జగిత్యాల రూరల్ మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులచే తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం సభ్యత్వ నమోదు చేయించిన అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇప్పటి వరకు ప్రభుత్వం ఐదు డిఎలను పెండింగ్లో ఉన్నాయని వెంటనే వాటిని మంజూరు చేయాలని అలాగే పేరివిజన్ కమిటీ రిపోర్ట్ తెప్పించి రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయులకు పేస్కేల్ పెంచాలని డిమాండ్ చేశారు.317 జీవో ఉపాధ్యాయులను వెంటనే తమ జిల్లాలకు పంపాలని ఉద్యోగ ఉపాధ్యాయులకు శాపంగా మారిన సిపిఎస్ విధానాన్ని రద్దుచేయాలని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల పోస్టులను మంజూరు చేసి బిఈడి,డిఎడ్ చేసిన సెకండరీ గ్రేడ్ వారితో కామన్ సీనియారిటీతో భర్తీ చేయాలని ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయున్ని నియమించాలని కెజిబివి పాఠశాలలో పనిచేసే వారికి పేస్కేల్ అమలు పరచాలని మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు వెంటనే బదిలీలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా బాధ్యులు ఎలిగేటి రాజేంద్రప్రసాద్,మహిపాల్రెడ్డి,జి.వి.రామకృష్ణ,కొలుముల శ్రీనివాస్,చిక్కుల రమేష్,జంగిలి గంగాధర్,సాయిని శ్రీనివాస్,మధు మునేందర్, నాగమల్ల రమేష్,కొండూరి రజినికాంత్, రాజేశ్వర్రావు,కస్తూరి శ్రీధర్,జున్ను శ్రీనివాస్, మూర్తి నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

---

## జగిత్యాల వార్త

# ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకంపై అవగాహన సదస్సు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలోని పురాణిపేటలో గురువారం రజకులుకు,ఇతర చేతివృత్తుల వారికి అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ నుండి అడిషనల్ డైరెక్టర్ ఎమ్ఎస్ఎమ్ఈ,దశరథ్ ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యాదగిరి,జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎల్.సాయిబాబా,రజకసంఘం నాయకులు అయిన పెద్దింటి రాజు,శ్రీనివాస్,దేవరాజు,పాల్గొన్నారు.

# భాగ్యమ్మను పరామర్శించిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



సమీరా ఛానల్ అధినేత రాజేష్ తల్లి భాగ్యమ్మ ప్రమాదవశాత్తు గాయపడగా జగిత్యాలలో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉండగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.

# నీటి మోటార్ నిర్మాణానికి భూమి పూజ

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల రూరల్ మండలం వంజరిపల్లిలో యాదవ సంఘం ఆవరణలో బోర్ మోటార్ ఏర్పాటుకు జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ భూమిపూజ చేశారు.గ్రామస్తులతో మరి సమస్యలపై చర్చించడం జరిగింది.ముందుగా వంజరి పల్లి గ్రామ యాదవ సంఘం నాయకులు పంతులు రాజయ్య,భార్య లస్మవ్వ అనారోగ్యంతో బాధపడుతుండగా వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకొని పరామర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీలక్ష్మి నరసింహస్వామిని దర్శించుకున్న మున్సిపల్ చైర్మన్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

పురాణిపేట్ శ్రీలక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో దుర్గమాత శరన్నవరాత్రోత్సవము వేడుకల కరపత్రంను ఆవిష్కరించిన మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్.ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లి కృప జగిత్యాల పట్టణ ప్రజలందరిపై ఉండాలని ఇట్టి ఉత్సవాలను ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని తల్లికృపకు పాత్రులు కాగలరని కొనియాడారు.ఈ కార్యక్రమంలో శ్రీదుర్గ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# పోలీస్‌ల పనితీరు బేష్

## మెట్‌పల్లి డిఎస్‌పి ఉమామహేశ్వర్‌రావు

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :




ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్లో పోలీసుల పనితీరు బేష్‌గా ఉందని మెట్‌పల్లి డిఎస్‌పి ఉమామహేశ్వరరావు అన్నారు. జగిత్యాల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ గురువారం డిఎస్పీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని, బాధితులకు ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్‌ని సంప్రదించవచ్చని అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా ఇక్కడికి వచ్చానని తెలిపారు. గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం నేరాలు తగ్గుముఖం పట్టాయని అసాంఘిక కార్యకలాపాలపై ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. పోలీస్ స్టేషన్‌లో పెట్రోల్ కార్, బ్లూకోట్ సిబ్బంది సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తున్నారని పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలు దూరంగా ఉన్నప్పటికి 10 నిమిషాల్లో చేరుకునే విధంగా పనిచేస్తున్నారని తెలిపారు. పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది పనితీరు భేషుగ్గా ఉందని అన్నారు. ఈ సందర్భంగా పెండింగ్ ఉన్న కేసులపై రివ్యూ చేశారు. పోలీస్ స్టేషన్‌ల పరిధిలోని కేసుల నమోదు, శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన వివరాలని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణంలో పైయస్ అమలు చేసిన తీరును విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వారి యొక్క డ్యూటీల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రిసెప్షన్ వర్టికల్ నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుళ్లను పిటిషన్ మేనేజ్మెంట్లో ఎంట్రీ చేసిన డాటాను తనిఖీ చేశారు. రిసెప్షనిస్ట్‌గా ప్రతి ధరఖాస్తుపై తప్పనిసరిగా పిటిషన్ మేనేజ్మెంట్‌లో జనరేట్ చేసినా రిసిప్ట్ ఇవ్వాలని సూచించారు. రికార్డులను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 55 విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు అదేవిధంగా సిస్టం, ఫైల్, క్రమపద్దతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు. రికార్డ్ రూమ్, రైటర్ రూమ్ తదితర అన్ని విభాగాలు తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ అంతా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకొని రావాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి సిఐ నిరంజన్‌రెడ్డి ఎస్సై అనిల్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పూర్తి స్థాయిలో రుణ మాఫీ చేయాలి

**- బిఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం రైతాంగానికి పూర్తి స్థాయిలో రుణ మాఫీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బిఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ డిమాండ్ చేశారు. 2లక్షల రుణ మాఫీ చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరా అధికారంలోకి వచ్చాక రైతులను మోసం చేస్తూ రుణ మాఫీని పూర్తి స్థాయిలో అమలు చేయడం లేదని అన్నారు. ఎలాంటి షరతులు లేకుండా తెలంగాణ రైతాంగానికి 2లక్షల రుణ మాఫ చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన వారందరికీ 2లక్షల రుణ మాఫీ అమలు చేయాలని కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర , మాజీ జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పాల్గొంటారని తెలిపారు.

# వైభవోపేతంగా కుంకుమ పూజలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



గణేష్ నవరాత్రుత్సవాల్లో భాగంగా గోదావరిఖని రాజ్యలక్ష్మి కాలనీలో ఏర్పాటు చేసిన ఆది మొక్కులవాడు నిత్య పూజలు అందుకుంటున్నారు. 6వ రోజు గణనాథునికి ప్రత్యేక పూజలతోపాటు కుంకుమ పూజలను వైభవోపేతంగా కాలనీ ప్రజలు నిర్వహించారు. పూజారి వెంకటాచార్యులు మహిళలచే అమ్మవారి వ్రత సంకల్పాన్ని వివరిస్తూ గౌరీ మాతకు కుంకుమ పూజలను ఘనంగా నిర్వహించారు. రాజ్యలక్ష్మి కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజలలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# స్మశాన వాటిక స్ధలం కోసం తహశీల్దార్ కు వినతి పత్రం

బోయినిపల్లి, ప్రభాత వార్త:

బోయినిపల్లి మండలం తడగొండ గ్రామంలో స్మశాన వాటికకు స్ధలం కోసం గ్రామ ఎస్‌సి, బిసి కాలనీకి చెందిన ప్రజలకు స్మశాన వాటిక లేక ఇబ్బందులకు గురవుతున్నారు. స్ధలం లేక రోడ్డు పక్కకు శవాలు దహనం చేయవలసిన పరిస్థితి ఏర్పడుతుందని, మా ఇబ్బందులను గుర్తించి స్మశాన వాటిక కోసం స్ధలాన్ని కేటాయించాలని గురువారం తహశీల్ధార్ పుష్పలత కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్ధులు, నాయకులు పాల్గొన్నారు.

# వినాయకుని ఆశీస్సులతో అందరూ బాగుండాలి

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



వినాయకుని ఆశీస్సులతో అందరూ బాగుండాలని సీనియర్ టాక్స్ కన్సల్టెంట్ వెంగళదాస్ శ్రీధర్ అన్నారు. పట్టణంలోని గాంధీ నగర్‌లో వినాయక మండపం వద్ద వారి తల్లిదండ్రులు స్వర్గీయ రాజేశ్వరీ కనకయ్య జ్ఞాపకార్థం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి, అన్నదానం నిర్వహించారు. గాంధీ నగర్ గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు బాబూ రావు ఆధ్వర్యంలో శ్రీధర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మేర్గు యాదగిరి, సామల రాజేంద్ర ప్రసాద్, కామని వెంకన్న, మేడి శ్రీధర్, సముద్రాల విష్ణు, కట్ల సంపత్, సిరిపురం రమేష్, కామని శ్రీకాంత్, శ్రీనివాస్, గాంధీ నగర్ యూత్ నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చేతి పంపునకు మరమ్మత్తులుచేయించిన ఆర్‌కె గ్రూప్ డైరెక్టర్ కటుకు ప్రవీణ్

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం కార్పొరేషన్ 13వ డివిజన్ విఠల్ నగర్‌లోని భజరంగీ యూత్‌లో చెడిపోయిన చేతి పంపునకు ఆర్‌కె గ్రూప్ డైరెక్టర్ కటుకు ప్రవీణ్ మరమ్మత్తులు చేయించారు. చేతి పంపు చెడిపోయి గత కొన్ని రోజులుగా ప్రజలు ఇబ్బందులు పడుతున్న ఎన్నిసార్లు అధికారులకు చెప్పిన పట్టించుకోలేదని, సమస్యను తెలుసుకున్న ఆర్‌కె గ్రూప్ డైరెక్టర్ కటుకు ప్రవీణ్ కుమార్ మున్సిపల్ అధికారులతో మాట్లాడి దగ్గరుండి చేతి పంపునకు మరమ్మత్తులు చేయించడంలో ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. డివిజన్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంకు కృషి చేస్తానని, అదేవిధంగా తన ఏజెండా ప్రకారం డివిజన్ ప్రజలకు సేవలందిస్తానని, రానున్న రోజుల్లో తనను ఆదరించి, ఆశీర్వదించాలని కోరారు.

# మెట్‌పల్లి వార్త



ఇబ్రహీంపట్నం, మల్లాపూర్

# వినాయకునికి ఘనంగా అభిషేకం

మెట్‌పల్లి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :



ఆర్యవైశ్య సంఘం మెట్పల్లి ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈ రోజు చక్కర అభిషేకము, సువర్ణ పుష్పాభిషేకం వినాయకుడికి ఇషట్టమైన 21 రకాల ఆకులతో బిల్వార్చన నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వినాయకునికి మొక్కులు చెల్లించారు. కార్యక్రమాలు ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షులు మైలారపు లింబాద్రి గారు, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మైలారపు రాంబాబు గారు, చాడ చందు గారు, పుల్లూరి జగదీశ్వర్ గారు, వాసవి గార్డెన్ అధ్యక్షులు కోట కిరణ్ కుమార్, దేవాయలం అధ్యక్షులు చాడ సురేష్, దొంతుల లక్ష్మీనారాయణ, కొత్త నవీన్, ఎలగందుల అజయ్, చిట్టిమిల్లి శ్రీనివాస్, బండారి గోపి, దొంతుల సంతోష్ పాల్గొన్నారు.

# న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో అన్నదానం

మెట్‌పల్లి టౌన్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :



గణపతి నవరాత్రోత్సవాల సందర్భంగా మెట్పల్లి కోర్టులో న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. పూజా కార్యక్రమాలు కూడా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి, ఉపాధ్యక్షుడు రాంబాబు, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, న్యాయవాదులు వడ్డేపల్లి శ్రీనివాస్, ఉజ్జల శ్రీనివాస్, శంకర్ రెడ్డి, లక్ష్మణ్, స్రవంతి, స్వప్న, రమేష్, మహేష్, మోహన్‌రెడ్డి, వినయ్, శంకర్, సత్యంలతో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

# గాయత్రి విద్యార్థులకు ప్రశంసా పత్రాలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



ఆగస్టు 15న మహావందానాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన పెద్దపల్లి గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులకు విద్యా సంస్థల అధినేత ఎల్లంకి శ్రీనివాస్ చేతుల మీదుగా గురువారం ప్రశంసా పత్రాలను అందజేశారు. మహావందన కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థుల్లో ఒక చైతన్యాన్ని నింపారని, దేశం కోసం పోరాడిన వీరుల చరిత్రను విద్యార్థులకు తెలియజేసేందుకు ఇలాంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించినందుకు మారెళ్ల వంశీకృష్ణకు ధన్యవాదాలు తెలిపారు. మహావందనం కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి ప్రశంసా పత్రం ఇవ్వడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ, విద్యార్థుల్లో ఇది నూతన ఉత్సాహాన్ని నింపుతుందని అన్నారు.

# శాంతియుత వాతావరణంలో నిమజ్జన వేడుకలు జరుపుకోవాలి

**- సిరిసిల్ల రూరల్ సిఐ మొగిలి**

**- వినాయక మండపాల నిర్వహకులతో సమావేశం**

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండలంలో శాంతియుత వాతావరణంలో నిమజ్జన వేడుకలు జరుపుకోవాలని సిరిసిల్ల రూరల్ సిఐ మొగిలి అన్నారు. గురువారం తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ఇంపీరియరల్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో తంగళ్ళపల్లి మండలంకు చెందిన వినాయక మండపాల నిర్వాహకులతో ఎస్ఐ డి.సుధాకర్ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిరిసిల్ల రూరల్ సిఐ మొగిలి మాట్లాడుతూ తంగళ్ళపల్లి మండలంలోని 30 గ్రామాల్లో మొత్తం 237 వినాయకులను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవడం జరిగిందని అన్నారు. ఆ వినాయకులకు జియో ట్యాగింగ్ చేసి ప్రతి రోజూ బ్లూకోల్ట్, పెట్రోకార్ సిబ్బంది నిరంతరం పర్యవేక్షిస్తున్నారని అన్నారు. ఈ నెల 15, 16, 17 తేదీల్లో ఎక్కువ మొత్తంలో వినాయకుల నిమజ్జనం ఉందని, ఈ రోజులలో నిమజ్జనం చేసే వారకు వినాయకుడిని వాహనంలో ఎక్కించేటప్పుడు, చెరువులో నిమజ్జనం చేసేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని, లేకపోతే ప్రమాదాలు జరగడానికి అవకాశాలున్నాయని పేర్కొన్నారు. వినాయక నిమజ్జన సమయంలో మహిళలు, వృద్ధులు, చిన్న పిల్లలు చెరువుల వద్ద జాగ్రత్తలు వహించి దూరంగా ఉండాలని, పెద్ద పెద్ద వినాయకులు ఉన్న వారు ముందు రోజే రూట్‌ను చూసుకొని ఆ రూట్ ప్రకారమే వెళ్లాలని, వినాయక శోభయాత్రకు ఎలాంటి ఆటంకం కలిగినా వెంటనే డయల్ 100కు ఫోన్ చేయాలని తెలిపారు. వినాయక మండపాల వద్ద మద్యం సేవించి ఆగడాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# గణేష్ నిమాజ్జనం ఏర్పాట్లు పనులను పరిశీలించిన చైర్‌పర్సన్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త ః



పట్టణంలోని మానేరు వాగులో ఏర్పాటు చేసిన పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ,డిఎస్పి చంద్రశేఖర్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల వినాయక నిమజ్జనంకు ఇబ్బందులు కల్గకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.మున్సిపల్ ఆధ్వర్యంలో 15లక్షల రుపాయలు నిదులు కేటాయించడం జరిగిందని తెలిపారు. భక్తులకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా అన్ని ఏర్పాటు పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు.ప్రజలందరు నిమజ్జనంకు పోలీస్ అధికారులకు సహకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మీర్జా ఫసహత్ అలీ బేగ్, సిఐ కృష్ణ, వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్,కౌన్సిలర్లు దార్నం అరుణ, డిఈ ప్రసాద్, ఏఈ నరసింహ స్వామి, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల కుటుంబాలకు పిఎఫ్ ఇన్సూరెన్స్ పత్రాల పంపిణి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త ః



మున్సిపల్ కార్యాలయంలోని మున్సిపల్ కార్మికులకు గురువారం పిఎఫ్ ఇన్సూరెన్స్, పెన్షన్ మంజూరు పత్రాలను మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ అందజేశారు.ఈ సందర్భంగా కార్మికులకు మరియు సిబ్బందికి ఈపీఎఫ్ ఖాతాలు తెరిపించి ప్రతి నెల పురపాలక సంఘం కార్యాలయం ద్వారా దాదాపు 350 మంది అవుట్ సోర్సింగ్ సకాలంలో చెల్లిస్తుందని తెలిపారు.వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడానికి కృషి చేస్తున్నారని అన్నారు.పారిశుద్ధ్య కార్మికులుగా పని చేస్తూ అకాల మరణంతో మరణించిన అవుట్ సోర్సింగ్ కార్మికులకు ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ కార్యాలయం ఈపిఎఫ్‌వో కరీంనగర్ వారి ద్వారా రావలసిన పియఫ్ ఇన్సూరెన్స్ పత్రాలను కుటుంబానికి అందజేయడం జరిగిందని తెలిపారు. విధి నిర్వహణలో భాగంగా ఉత్తమ సేవలందించిన పారిశుద్ధ్య కార్మికులైన మొర్గు రామస్వామి, తుమ్మ బాలరాజు, సిరిగిరి సురేష్ మరణించగా వారి కుటుంబ సభ్యులలో ఒకరికి ఉద్యోగ భద్రత కల్పించి వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక భరోసాను కల్పించడం జరిగిందని అన్నారు. మున్సిపల్ కమిషనర్ మీర్జా ఫసహత్ అలీ బేగ్,మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, కౌన్సిలర్ దార్నం అరుణ, లింగంపల్లి సత్యనారాయణ, బోల్గం నాగరాజు, సానిటరి ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, ఉమార్, రఘు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమ విద్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్


తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండలం ఇందిరమ్మ కాలనీ లోని గిరిజన సంక్షేమ విద్యాలయాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా గురువారం సందర్శించారు. పిఈటితో ఇబ్బందులు ఎదురవుతున్నా యంటూ రోడ్డుపై విద్యార్థులు ఆందోళన చేయగా, కలెక్టర్ ఆదేశాల మేరకు డిఈఓ రమేష్ కుమార్ చేరుకొని, విద్యార్థులతో మాట్లాడారు. వెంటనే పిఈటిని తొలగించారు. అనంతరం కలెక్టర్ విద్యాలయానికి చేరుకొని విద్యార్థులతో మాట్లాడారు. ఎలాంటిఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని స్పెషల్ ఆఫీసర్, ప్రిన్సిపాల్‌కు సూచించారు. ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకు రావాలని పేర్కొన్నారు. ఇక్కడ విద్యాలయం ప్రత్యేక అధికారి, డిసిఓ రామకృష్ణ, ప్రిన్సిపాల్ శంకుతల తదితరులున్నారు.

# ఘనంగా సామూహిక కుంకుమార్చన

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గంభీరావుపేట మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక అచ్చయ గుడిలో గురువారం సామూహిక కుంకుమార్చన ఘనంగా జరిగింది. ఆలయ పురోహితులు సంకెపల్లి సుధాకర్‌శర్మ వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున మహిళలు సామూహిక కుంకుమార్చన, గాజులపూజ, సుహాసిని పూజలతో పాటు 21పూలు పత్రిలలో వినాయకున్ని పూజించారు. పెద్ద ఎత్తున మహిళలు భక్తిశ్రద్ధలతో వినాయక పూజలో పాల్గొని స్వామివారికి మంగళహారతులు సమర్పించారు. ప్రత్యేక పూజల అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బచ్చు కృష్ణమూర్తి గుప్త, ఉపాధ్యాక్షులు ఉప్పల కృష్ణమూర్తి గుప్త. సలహాదారులు బచ్చు నాగరాజుగుప్త, కార్యదర్శి మందుల రవి గుప్త, పసుపునూరి హన్మాండ్లు గుప్త, బొందుగుల అంజనేయులు గుప్త, అయిత రమేష్ గుప్తలతో పాటు సంఘ సభ్యులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# గణేష్ మండపం వద్ద కుంకుమ పూజలు

ఎల్లారెడ్డి పేట, ప్రభాతవార్త.



ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ గ్రామంలో శ్రీ చైతన్య యూత్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రుత్సవాల్లో భాగంగా నెలకొల్పిన వినాయక విగ్రహం వద్ద మహిళలు గురువారం కుంకుమ పూజలు చేశారు. గ్రామ పురోహితులు రాచర్ల విశ్వనాథం శర్మ మహిళలతో కుంకుమ పూజలు చేయించి గణపతి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు చైతన్య యూత్ సభ్యులు అన్నదానం చేపట్టారు.

# మొక్కలు నాటి వాటి సంరక్షించాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త ః



మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని కళసారథి శ్రీధర్ రెడ్డి అన్నారు.గురువారం పట్టణంలోని 26వార్డులో తెలంగాణ సాంస్కృతిక సారథి, జిల్లా సమాచార పౌర సంబందాల శాఖ ఆధ్వర్యంలో కళజాత నిర్వహించారు.ఈ సందర్భంగా కళజాతలో ప్లాస్టిక్ కవర్ల వాడకంతో జరిగే నష్టలను వివరించారు.వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాదులపై తీసుకోవాల్సిన జాగ్రతలపై అవగాహన కల్పించారు.బట్టల సంచులు వాడి ప్లాస్టిక్ ని పట్టణం నుండి తరమి వేయాలని అన్నారు.స్వచ్ఛత పాటించి ఈగల దోమలు వృద్ధి చెందకుండా తగు జాగ్రతలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గద్దం శ్రీనివాస్, గణేష్, రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

# నేతన్నల చేయూతపై హర్షం

**- పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో**

**సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం**

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ చేనేత కార్మికులకు నేతన్న చేయూత, భరోసా లాంటి కార్యక్రమాల ద్వారా రుణ మాఫీ చేసినందుకు సంతోషం వ్యక్తం చేశారు. సిరిసిల్ల చేనేత కార్మికులకు బతుకమ్మ చీరల ఆర్డర్లు ఇవ్వడం వలన ఇక్కడి కార్మికులకు మరింత ఉపాధి దొరుకుతుందని, చేనేత కార్మికులు అధైర్యపడవద్దని, ఆత్మహత్య చేసుకోవడం లాంటివి చేయకూడదని, కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటూ నిరంతరం ఉపాధి కల్పిస్తుందని అన్నారు. గత పాలక ప్రభుత్వం మాదిరిగా చెప్పేది ఒకటి చేసేది ఒకటిలా కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత కార్మికులకు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీని హైదరాబాద్‌లో ప్రారంభించారని, దీని ద్వారా మరింత ఉపాధి దొరుకుతుందని అన్నారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం సభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కి, సిరిసిల్ల నియోజక వర్గ ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డికి, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నేరెళ్ల నరసింగం, మచ్చ శ్రీనివాస్, రాపల్లి ఆనందం, మోర రాజు, అంకారావు మహేష్, సుద్దాల కరుణాకర్, పరుశరాములు, సుద్దాల శ్రీనివాస్, పద్మశాలి సంఘం సభ్యులు, గ్రామస్తులున్నారు.

# విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగు పరిచేందుకు పటిష్ట చర్యలు





- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ఓదెల మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్
- పాఠశాలలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా చర్యలు
- పారిశుద్ధ్యం కార్యక్రమాలు పకడ్బందీగా నిర్వహించాలి

**ఓదెల, ప్రభాత వార్త:** ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఓదెల మండలానికి వచ్చిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కు పలు గ్రామాలలో అధికారులు, విద్యార్థులు ఘన స్వాగతం పలికి పుష్పగుచ్ఛాలు అందజేశారు. అనంతరం కనగర్తి, మడక, ఓదెల గ్రామాలలో కనగర్తి లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, వెటర్నరీ హస్పటల్, పల్లె



దవాఖానాలను కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కింద చేపట్టిన పనులను పరిశీలించారు. ప్రభుత్వం కల్పించిన మౌళిక వసతులను వినియోగించుకుంటూ విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుపరచాలని, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాకులకు సూచించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ల్యాబ్ లో అవసరమైన అదనపు ఫ్యాన్, లైట్ సౌకర్యం కల్పించి వెంటనే కల్పించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పల్లె దవాఖానాలలో గ్రామంలోని వైరల్ జ్వరాలు గురించి అడిగి తెలుసుకున్న కలెక్టర్ గ్రామంలో పారిశుద్ధ్య చర్యలు పకడ్బందీగా చేపట్టాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. మడక గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో వర్షపు నీరు నిలువకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లల ఎదుగుదలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని, పోషక లోపం ఉన్న పిల్లలను గుర్తించి వారికి అవసరమైన అదనపు పోషకాలు అందజేయాలని సూచించారు. అనంతరం ఓదెల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తహశీల్దార్ కార్యాలయం సందర్శించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల ప్రాథమిక విద్యా ప్రమాణాలను పరిక్షించిన కలెక్టర్ ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అయినా చదవడం, రాయడం, గణితం వంటివి వచ్చేలా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ పర్యటనలో డిప్యూటి సీఈవో సంధ్యారాణి, తహశీల్దార్ బి. యాకన్న, ఎంపిడివో జి. తిరుపతి, ఎంఈవో ఏ. రాజయ్య, ఏవో బి. భాస్కర్, డిప్యూటి తహశీల్దార్ అనిల్, ఎంపివో షబ్బీర్, పిఆర్ ఏఈ జగదీష్, పిహెచ్ డాక్టర్ సాహబజ్ ఖాన్, ఏపిఎం లత మంగేశ్వరి, ఈజీఎస్ శ్వేత, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ఉమాదేవి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

### జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

**ధర్మపురి,ప్రభాతవార్త :** విద్యార్థులకు మోనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్‌ను ఆదేశించారు.ధర్మపురి మండలం మగ్గిడిలో గల సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలను గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. సందర్భంగా తరగతి గదులతో పాటు వంటగదిని పరిశీలించారు. అలాగే మద్యాహ్న భోజనాన్ని పరిశీలించి మెనూ ప్రకారం భోజనాన్ని అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు.పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని కాంపౌండ్ వాల్ మరమ్మత్తులను వెంటనే చేయించాలని అధికారులను ఆదేశించారు .విద్యార్థులకు సౌకర్యాల విషయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని



ఆదేశించారు.ఈ సందర్భంగా ఆయన వెంట షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి రాజకుమార్,తహశీల్దార్ కృష్ణచైతన్య సిబ్బంది ఉన్నారు.

## ర్యాగింగ్ చట్టరిత్యా నేరం

- మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకోవద్దు
- కళాశాల యాజమాన్యాలు విద్యార్థుల అలవాట్లను గమనించాలి
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**వేములవాడ, ప్రభాతవార్త:** ర్యాగింగ్ చేయడం చట్టరిత్యా నేరమని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. గురువారం వేములవాడలోని స్థానిక పంక్షన్ హాల్‌లో మహిళల రక్షణ, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలపై పాలిటెక్నిక్, డిగ్రీ, జెఎన్‌టియుహెచ్ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమైందని, అన్ని విద్యా సంస్థల్లో యాంటి ర్యాగింగ్ కమిటీలు ఏర్పాటు చేసి ర్యాగింగ్‌మొదటి దశలోనే కట్టడి చేయాలని, కళాశాల యాజమాన్యాలు, విద్యార్థుల అలవాట్లను, నడవడికను ఎప్పటికప్పుడు గమనించాలని తెలిపారు. విద్యార్థులు ర్యాగింగ్ చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని, తోటి విద్యార్థులతో అసభ్యంగా ప్రవర్తించడం, వారిని ఇబ్బందులకు గురి చేయడం మంచి విద్యార్థి లక్ష్యం



కాదని అన్నారు. ర్యాగింగ్ చేయడం నేరమని, ఎవరైనా ర్యాగింగ్‌కు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ర్యాగింగ్‌కు పాల్పడే వారి వివరాలను డయల్ 100కు తెలియజేయాలని సూచించారు. గంజాయి, డ్రగ్స్ వంటి మద్దు పదార్థాలాంటి వ్యసనాలకు బానిసై విద్యార్థులు భవిష్యత్ నాశనం చేసుకోవద్దని అన్నారు. విద్యార్థినీలు, మహిళలు మౌనం వీడి ముందుకు వచ్చి సమస్యలు పరిష్కరించుకోవాలని, నిర్భంయగా ముందుకు వచ్చి మీ సమస్యను చెప్పుకున్నప్పుడే మరింత భద్రత కల్పించగలుగుతామని, మహిళలు, విద్యార్థినీలు జిల్లా షీ టీం నెంబర్ 8712656425కు ఫిర్యాదు చేస్తే చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ సమావేశంలో ఎఎస్పీ శేషాద్రిని రెడ్డి, సిఐ వీర ప్రసాద్, ఎస్ఐలు రమేష్, అంజయ్య, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శంకర్, జెఎన్‌టియుహెచ్ కళాశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ చారి, షీ టీమ్ సిబ్బంది, భరోసా సెంటర్ సిబ్బంది, కళాశాల యాజమాన్యం, విద్యార్థులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ నష్టాలపై విస్తృత ప్రచారం కల్పించాలి




- అదనపు కలెక్టర్ జివి.శ్యాంప్రసాద్ లాల్
- మాదక ద్రవ్యాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్ష

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై విస్తృత ప్రచారం కల్పించాలని అదనపు కలెక్టర్ జివి.శ్యాం ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అదనపు కలెక్టర్ జివి.శ్యాంప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలో నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్‌డిపిఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాదక ద్రవ్యాల వాడకం, నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సి విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను సుదీర్ఘంగా చర్చించారు. అదనపు కలెక్టర్ జివి శ్యాం ప్రసాద్ లాల్ మాట్లాడుతూ డ్రగ్స్ మాదక ద్రవ్యాల నియంత్రణ కోసం జిల్లా నార్కోటిక్ సమావేశంలో పాల్గొనే ప్రతి శాఖ ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకొని అమలు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. మాదక ద్రవ్యాలకు బానిసై వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సెలింగ్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు సూచించారు. గోదావరిఖని ఆసుపత్రిలో 10 పడకల డీ అడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని, అవసరమైన వారికి ఇక్కడ చికిత్స అందించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎసిపి జి.క్రిష్ణ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్, సంబంధిత అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రకాష్ తదితరులున్నారు.

## భూ ఆక్రమణలపై కఠిన చర్యలు

- అదనపు కలెక్టర్ జివి.శ్యాంప్రసాద్ లాల్





**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలోని ప్రభుత్వ భూములు, చెరువు శిఖం భూములలో జరిగిన భూ ఆక్రమణలపై కఠిన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ జివి.శ్యాంప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అదనపు కలెక్టర్ జివి.శ్యాంప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సంబంధిత అధికారులతో భూ ఆక్రమణలపై సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జివి.శ్యాంప్రసాద్ లాల్ మాట్లాడుతూ మండలాల వారీగా ప్రభుత్వ భూములు, చెరువు శిఖం భూములు, నాలాలపై జరిగిన ఆక్రమణలను గుర్తించి నివేదిక అందజేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ భూములు, చెరువు శిఖం భూములు, నాలాలను ఆక్రమించి ప్రస్తుతం జరుగుతున్న నిర్మాణాలను వెంటనే తొలగించాలని, ఇప్పటికే జరిగిన నిర్మాణాలపై నివేదిక రూపొందించి చట్ట ప్రకారం వాటిపై సైతం కఠిన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి వి.హనుమా నాయక్, మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్‌లు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

## ఉజ్జయిని మహాంకాళి జ్యోతిర్లింగాన్ని దర్శించుకున్న మాజీ మంత్రి రాజేశంగౌడ్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** మద్యప్రదేశ్‌లోని ఉజ్జయినిలో గల మహాంకాళి జ్యోతిర్లింగాన్ని దర్శించుకున్న మాజీ మంత్రి మొదటి తెలంగాణ ఫైనాన్స్ కమీషన్ చైర్మన్ జి.రాజేశంగౌడ్ తన సతీమణి శ్యామల దేవి, ఇతర కుటుంబ సభ్యులతో కలిసి భస్మహారతిలో పాల్గొన్నారు.

కరీంనగర్ వార్త

# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక కృషి

- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం, మంత్రులంతా కంకణ బద్ధులై ఉన్నారని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. గురువారం వెలిచాల రాజేందర్ రావు కరీంనగర్‌లోని తన ఇంటికి టీఎన్జీవోల సంఘం రాష్ట్ర నేతలతో పాటు నాయకులు, ప్రతినిధులను బ్రేక్ ఫాస్ట్‌కు ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారితో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో వెలిచాల రాజేందర్ రావు మాట్లాడారు. ఉద్యోగుల సహకారంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలు విజయవంతం అవుతాయని పేర్కొన్నారు. సెప్టెంబర్ 17వ తేదీ నుంచి ప్రారంభమయ్యే ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రభుత్వ ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల నాయకులు చిత్తశుద్ధితో విజయవంతం చేయాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్‌తో పాటు టీఎన్జీవో సంఘం నాయకులను వెలిచాల రాజేందర్ రావు సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి సంగెం లక్ష్మణరావు, కేంద్ర సంఘం నాయకులు నాగుల నరసింహస్వామి, రాగి శ్రీనివాస్ ప్రభాకర్ రెడ్డి, టీజీఓ నాయకులు కాళీ చరణ్, మామిడి రమేష్, అర్బన్ అధ్యక్షుడు సర్దార్ హర్మేందర్ సింగ్, రూరల్ అధ్యక్షుడు మారుపాక రాజేష్ భరద్వాజ్ పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఆర్ కళాశాల మద్దతు కోరిన నరేందర్ రెడ్డి



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రఖ్యాతిగాంచిన ఎస్ఆర్ఆర్ డిగ్రీ, పీజీ కళాశాలలో తాను విద్యను అభ్యసించడం పూర్వజన్మ సుకృతం అని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ఆర్ డిగ్రీ, పీజీ కళాశాల అధ్యాపకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్, అదిలాబాద్, నిజామాబాద్, మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. తాను చదువుకున్న ఎస్ఆర్ఆర్ డిగ్రీ, పీజీ కళాశాలకు విచ్చేసి సమావేశం నిర్వహించడం ఆనందంగా ఉందని, పట్టభద్రుల ఎమ్మెల్సీ బరిలో నిలుస్తున్న సందర్భంగా ప్రభుత్వ లెక్చరర్లను కలిసి వారి మద్దతును కోరుతున్నానని, తనకు ఒక అవకాశం ఇవ్వాలని కోరారు. ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన భవన మంజూరి గురించి ప్రభుత్వంతో చర్చిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది ఉన్నారు.

# ప్రాజెక్టులు పూర్తి స్థాయిలో నిండడం శుభపరిణామం

- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** ప్రాజెక్టులు పూర్తి స్థాయి నీటి మట్టం వరకు నిండడం శుభపరిణామం అని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. మానేరు డ్యాం సందర్శించి నీళ్లలో పూలు వదిలి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. గత కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో నిర్మించిన శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు, వరద కాలువ వల్లే మిడ్ మానేరు గాని లోయర్ మానేరు గాని నిండాయని అన్నారు. రాబోయే వేసవిలో త్రాగునీరుకు, సాగునీరుకు ఎటువంటి ఇబ్బంది ఉండదని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొరివి అరుణ్ కుమార్, శ్రవణ్ నాయక్, సమద్ నవాబ్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, పోరండ్ల రమేష్, జీడి రమేష్, దన్న సింగ్, ఖిరోద్దీన్, షబానా మహమ్మద్, ఊరడి లత, జ్యోతిరెడ్డి, మహాలక్ష్మి, రజితా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ట్రస్ట్ పేరుతో ప్రభుత్వ భూమి కబ్జా

- దర్గాగా షెడ్డు నిర్మాణం - చోద్యం చూస్తున్న అధికారులు

**ఎలిగేడు,ప్రభాతవార్త :** ప్రభుత్వ భూములను కాపాడి ఎలాంటి నిర్మాణాలను చేపట్టకుండా చూడవలసిన రెవెన్యూ అధికారులు పంచాయితీ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడంతో ప్రభుత్వ భూములను కబ్జాలు చేస్తూ ట్రస్టుల పేర గుడుల పేర ప్రార్థన మందిరాల పేర ప్రభుత్వ భూములను కబ్జాలు చేస్తున్నారని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి.ఎలిగేడు మండల కేంద్రం నడిబొడ్డున కొంతమంది కలిసి ట్రస్టు ముసుగు వేసుకొని విలువైన ప్రభుత్వ భూమిని కబ్జా చేసి గ్రామపంచాయతీ నుండి ఇలాంటి అనుమతులు లేకుండా భూమికి ప్రభుత్వము నుండి ఎలాంటి పత్రాలు లేకుండా షెడ్డు వేయడంపై సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ప్రతిరోజు అధికారులు పోయే దారిలో ప్రభుత్వ భూమిని కబ్జా చేసి అక్రమంగా దర్గాగా షెడ్డు నిర్మాణం చేసుకుంటే అధికారులు ఏం చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. రెవిన్యూ అధికారులే ప్రభుత్వ భూములను కాపాడకుండా అమామ్యాలకు అలవాటుపడి ప్రభుత్వ భూములను అప్పనంగా అంగ బలం అధికార బలం ఉన్న వాళ్లకు అప్పనంగా కట్టబెడుతున్నారనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ప్రభుత్వ భూమిలో గ్రామపంచాయతీ అనుమతులు లేకుండా షెడ్డు నిర్మించి రాజకీయ బలం కోసం ప్రజాప్రతినిధులచే ప్రారంభాలు చేయడం ఇటీవల ఒక అనవాయితీగా మారింది. నిలువ నీడలేని నిరుపేదలు ఇల్లు నిర్మించుకోవడానికి ప్రయత్నిస్తే చిటికలో వాలే అధికారులు ఆర్థిక బలం ఉన్న వాళ్లు నిర్మించుకుంటే ఆ వైపు వెళ్ళి ఆపకపోవడంపై రాజకీయ ఒత్తిళ్ల మామూళ్ల పర్వమ అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. చెరువులు, కుంటలు ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న వారిపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేయడంతో మండల కేంద్రంలో అక్రమంగా కబ్జాలు చేసుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై తహసీల్దార్ వివరణ కోసం ప్రయత్నం చేయగా అందుబాటులోకి రాలేదు.



# మంత్రి చొరువతో యధావిధిగా కొనసాగుతున్న బస్సుల రాకపోకలు

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో గంభీరావుపేట మండల కేంద్రంలో బస్సుల రాకపోకలు యధావిధిగా కొనసాగుతున్నాయి. ఇటీవల కురిసిన భారి వర్షాలకు మండల కేంద్రంలోని లింగన్నపేట వాగు ఉధృతంగా ప్రవహించి హైలెవల్ బ్రిడ్జి నిర్మించే క్రమంలో పాత బ్రిడ్జిని తొలగించారు. తాత్కాలికంగా వేసిన రహదారి వరద ప్రవాహానికి కొట్టుకపోయి, మండల కేంద్రం మీదుగా సిద్దిపేట-కామారెడ్డి బస్సుల రాకపోకలు నిలిచిపోయాయి. బస్సుల రద్దుతో ప్రాంత ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బస్సులు యధావిధిగా కొనసాగించాలని కోరుతూ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహ్మద్ హమీద్ వినతిపత్రం ద్వారా మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. తక్షణం స్పందించిన మంత్రి మండల కేంద్రం మీదుగా బస్సులు యధావిధిగా కొనసాగించాలని అధికారులకు ఆదేశాలు జారి చేశారు. దీంతో బస్సుల రాకపోకలు ఎప్పటిలాగా మండల కేంద్రం మీదుగా యధావిధిగా కొనసాగుతుండడంతో ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తంచేస్తున్నారు. బస్సులు రాకపోకలకు కృషి చేసిన మంత్రికి గ్రామ పురోహితులు రాచర్ల పార్థసారథి శర్మతో పాటు పలువురు గ్రామస్తులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## క్యాన్సర్ నివారణపై మహిళలకు అవగాహన




**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్‌లోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల(స్వయం ప్రతిపత్తి)లో మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో గురువారం మహిళా విద్యార్థినుల్లో క్యాన్సర్, ప్రత్యేకించి గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలిపే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ కే.రాధ మాట్లాడుతూ.. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ రావడానికి గల కారణాలతో పాటు ఈ వ్యాధి నుంచి బయటపడేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో విద్యార్థులకు వివరించారు. అలాగే వారు కళాశాల విద్యార్థులకు, అధ్యాపకులకు గర్భాశయ క్యాన్సర్ వ్యాక్సిన్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వరలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మన్సూర్ సుల్తానా, సీరమ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా నుండి ప్రకాష్, మహిళా సాధికారత సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ రజినీదేవి, కళాశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


### జిల్లా ఆర్యవైశ్య మహాసభ మీడియా కన్వీనర్‌గా
## చిట్టిమల్ల మహేందర్ నియామకం



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ మీడియా కన్వీనర్‌గా చిట్టిమల్ల మహేందర్‌కు జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు కన్న కృష్ణ నియామక పత్రం అందజేశారు. గురువారం నగరంలోని వైశ్య భవన్‌లో ఈ నియామక పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా చిట్టిమల్ల మహేందర్ మాట్లాడుతూ.. నేను గతంలో కూడా ఆర్యవైశ్య మహాసభ మీడియా కన్వీనర్‌గా పని చేశానని, ఈసారి కూడా నాకు ఈ అవకాశం ఇచ్చినందుకుగాను ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు కన్న కృష్ణకు, జిల్లా బాధ్యులకు ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో వైశ్య సేవా కేంద్రం మాజీ అధ్యక్షుడు పెద్ది రామన్న, ప్రధాన కార్యదర్శి కొమురవెల్లి వెంకటేశం, కోశాధికారి పడకంటి శ్రీనివాస్, ఎలగందుల మునీందర్, రామిడి శ్రీధర్, యువజన అధ్యక్షుడు జీడిగే సాయికృష్ణ, మహిళ అధ్యక్షురాలు సకిలం స్వప్న, ఆకుల మెహర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రొసీడింగ్ పత్రాం అందజేత

**కోరుట్ల రూరల్,ప్రభాతవార్త:** మండలంలోని అయిలాపూర్ గ్రామంలోని సరస్వతి శిశుమందిర్ పాఠశాలకు బిఆరెస్ రాజ్యసభ ఎంపీ డి.దామోదర్ రావు నిధులు మంజూరు చేసిన రూ.7లక్షల విలువ గల ప్రొసీడింగ్ పత్రాన్ని పాఠశాల యాజమాన్యానికి కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అందజేశారు. ఈకార్యక్రమంలో బిఆరెస్ మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేష్,నాయకులు పిడుగు సంధయ్య, గడికొప్పుల గోపాల్, తదితరులు పాల్గొన్నారు.



# జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు షురూ.....

**-- సూపరింటెండెంట్ శ్రీకాంత్ రెడ్డి చొరవతో ప్రసవాలు ప్రారంభం**

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

పేద ప్రజల పట్ల దేవుడు అనే పేరున్న జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పారిపాటి శ్రీకాంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన అతి కొద్ది



సమయంలోనే జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రిలో ఎంతో కాలంగా నిలిచిపోయినా ప్రసవాలు షురూ అయ్యాయి. జమ్మికుంట లోని ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం గర్భిణీలకు ప్రసవాలను చేయడాన్ని ఆరంభించారు. ఆరు మాసాలుగా గైనకాలజిస్ట్ లేకపోవడంతో ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు చేయడాన్ని నిలిపివేశారు. డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి చొరవతో గురువారం ప్రభుత్వ ఆసుపత్రిలో మొదటి ప్రసవం చేశారు. కరీంనగర్ డిసిహెచ్ఎస్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మొదటి కాన్పు కేసు చేశారు. జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతి సంవత్సరం గురువారం ప్రసవాలు జరుగుతాయని జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

# మోడల్ స్కూల్ లో ఉచిత కంటి వైద్య శిబిరం

*వీణవంక, ప్రభాత వార్త:*

వీణవంక మండలం ఘన్ముకుల గ్రామంలోని మోడల్ స్కూల్ లో ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించబడునని, దీన్ని విద్యార్థులంతా సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఎ. వేణుగోపాల్ రెడ్డి గురువారం తెలిపారు.

# వీణవంక మండలంలో బిజెపి సభ్యత్వ నమోదు ప్రారంభం

*వీణవంక, ప్రభాత వార్త:*

వీణవంక మండలం చల్లూరు గ్రామంలో మండల బిజెపి శాఖ అధ్యక్షుడు రామిడి ఆదిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం సభ్యత్వ నమోదు



ప్రారంభించబడింది. దీనికి సభ్యత్వ ప్రముఖులు పుప్పాల రఘు, మడుగూరు సమ్మిరెడ్డిలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు విద్యా సాగర్ రెడ్డి, సీనియర్ నాయకులు పెద్ది మల్లారెడ్డి, సదానందం, గోవిందా రెడ్డి, తిరుపతి రెడ్డి, ముత్యాల రవీందర్, శ్యామ్‌సన్, గూడెపు సమ్మయ్య, కుమారస్వామి, వీరస్వామి, తిరుమల్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# సేవా మార్గంలో మద్దుల ముందడుగు

**-- గ్రామాభివృద్ధి, సంక్షేమం కై కృషి**

*వీణవంక, ప్రభాత వార్త:*

గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమమే సేవా మార్గంలో కరోనా విపత్కర పరిస్థితుల్లో గ్రామంలో నిత్యావసర సరుకుల నుండి ఇటీవల గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటుతో పాటు పలు ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ ప్రజల ప్రశంసలు పొందుతూ ముందడుగు వేస్తున్న రెండు పదుల యువకుడు మండలంలోని లస్మక్కపల్లి గ్రామానికి చెందిన



మద్దుల ప్రశాంత్...... ప్రశాంత్ ఇటీవల చెక్ డ్యాం నుండి నీటి వృధా పోకుండా అధికారుల దృష్టికి తీసుకెళ్ళి మర్మత్తులు చేయించారు. అంతేకాకుండా గత నెల రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు లస్మక్కపల్లి, నర్సింగాపూర్ గ్రామాల మధ్య రహదారి పై చెట్లు పడి పోవడంతో మా ప్రజలకు రవాణా సౌకర్యం ఇబ్బందిగా మారడంతో తన స్వంత ఖర్చులతో జెసిబి సహాయంతో తొలగించి రెండు గ్రామాల ప్రజలతో శభాష్ అనిపించుకున్నాడు. అంతేకాకుండా ఆయన గ్రామంలోనే భారీ వర్షాల కారణంగా ప్రధాన రహదారి బురదమయం కావడంతో ఎవరు ముందుకు రాకపోవడంతో తన స్వంత ఖర్చుతో టిప్పర్ల ద్వారా మొరంతో చదును చేయించాడు. గ్రామంలోని ఏ సమస్యనైనా గ్రామ కాంగ్రెస్ నాయకునిగా గ్రామ ప్రజల కోరిక హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు దృష్టికి తీసుకెళ్ళి భవిష్యత్తులో గ్రామాభివృద్ధి, సంక్షేమానికి కృషి చేస్తూ గ్రామస్థుల మన్ననలను పొందుతానని గురువారం " ప్రభాత వార్త " తో తెలిపాడు.

# కొండగట్టు అంజన్న ను దర్శించుకున్న అంబర్‌పేట్ ఎమ్మెల్యే

*మల్యాల, ప్రభాత వార్త:*

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని గురువారం అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్వర్లు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన అర్చకులు స్వస్తి వేదమంత్రాలతో ఆహ్వానం పలికి అనంతరం స్వామివారి అంతరాలయం దర్శనం జరిపించారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదములు అందించి సత్కరించారు. అంతేకాకుండా ప్రముఖ సినీ నటుడు రాజీవ్ కనకాల శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు మహా మండపంలో శాలువాతో సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదము అందించి ఆశీర్వచనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ హరినాథ్, టెంపుల్ ఇన్స్పెక్టర్ షకీలా అశోక్ తో పాటు అర్చకులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం

*శంకరపట్నం, ప్రభాత వార్త:*

గ్రామాల్లో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం ను వేగవంతం చేయాలని జిల్లా అధికార ప్రతినిధి అవివేలి సమ్మిరెడ్డి సూచించారు. సభ్యత్వ నమోదు మండల స్థాయి కార్యక్రమాన్ని గురువారం శంకరపట్నం మండల కేంద్రంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా ఏ. వెంకట రెడ్డి, నాయన వెంకట్ రెడ్డి హాజరై మాట్లాడుతూ... పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రతి గ్రామం నుండి ఎంతో మంది బిజెపి ని ఆదరించారని, వారందరికి సభ్యత్వం ఇచ్చేలా ప్రయత్నం చేయాలని కోరారు. గ్రామానికి ఇద్దరి చొప్పున నియామకమైన ఇంచార్జీలు బూత్ ల వారీగా సభ్యత్వం పై దృష్టి సారించాలని తెలిపారు. రాష్ట్రస్థాయి నుండి బూత్ స్థాయి కార్యకర్తలందరూ సభ్యత్వం చేసుకోవాలని సూచించారు. 8800002024 ఫోన్ నెంబర్ ద్వారా గానీ, నమో ఆప్ ద్వారా గానీ స్కానర్ ద్వారా గానీ సభ్యత్వం తీసుకోవచ్చని పేర్కొన్నారు. జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దండు కొమురయ్య, మండల ప్రధాన కార్యదర్శి దాసరి నరేందర్, అశోక్, మండల వివిధ మోర్చాల అధ్యక్షులు సాగర్, చుక్కల శ్రీకాంత్, బిజిలి సారయ్య, వివిధ గ్రామాల బూత్ స్థాయి అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త

# రూ.20 లక్షలతో మహిళ వ్యాపారి పరారీ..?

**-అప్పులిచ్చిన వారికి కుచ్చుటోపీ**

**-పోలీసులను ఆశ్రయించిన బాధితులు**

**-మండలంలో చర్చనీయాంశం**

*కోనరావుపేట,ప్రభాతవార్త:*

తెలిసిన వారి అందరి దగ్గర వడ్డీ ఆశచూపి వేలు,లక్షల అప్పులు చేసి, ఆ సైసల్‌తో ఓ మహిళ వ్యాపారి పరారైనా ఘటన కోనరావుపేట మండలం వెంకట్రావుపేట గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. స్థానికంగా కిరాణం వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న సదరు మహిళ కొద్ది రోజుల క్రితం తెలిసిన వారి వద్ద వడ్డీ ఇస్తానని, చెప్పి రూ. లక్షల్లో అప్పులు చేసింది. కొన్ని సార్లు తీసుకున్న అప్పులు తిరిగి చెల్లించడంతో నమ్మకం కలిగిన వ్యక్తులు తిరిగి అప్పులు ఇచ్చారు. ఒకరైతే చిరు వ్యాపారం చేసుకుంటూ, పైసా పైసా కూడబెట్టి దాదాపుగా,రూ. 2.50లక్షలు వడ్డీకి అప్పుగా ఇచ్చి మోసపోయాడు. సదరు మహిళ తన ఇంటితో పాటు వేములవాడ ప్రాంతంలో భూమిని సైతం విక్రయించి,వారం రోజుల క్రితం ఇంటిలో ఉన్న సామాగ్రితో సహా పరారైంది. ఇంటికి నిత్యం తాళం కనిపించడంతో అప్పులు ఇచ్చిన వారికి అనుమానం వచ్చి ఆరా తీయడంతో సదరు మహిళ రూ.20లక్షలతో ఉడాయించిందనీ తెలుసుకొని లబోదిబోమన్నారు. తమకు న్యాయం చేసి, సదరు మహిళ నుంచి తిరిగి డబ్బులు ఇప్పించాలని ఎస్పీ శేఖర్‌రెడ్డిని కలిసి, ఫిర్యాదు చేసే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. ఈ బాధితులే కాకుండా గ్రామంలో మరింతా బాధితులు ఉన్నారని సమాచారం. ఏదిఏమైనా మహిళ వ్యాపారి లక్షలతో పరారీ కావడం మండలంలో చర్చనీయాంశంగా మారింది.

# ఏచూరి మరణం దళిత, అణగారిన వర్గాలకు తీరని నష్టం

**- ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు**

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం దళిత అణగారిన వర్గాలకు తీరని నష్టమని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు అన్నారు. దళిత అణగారిన వర్గాలను ఏకతాటిపైకి తీసుకు వచ్చి, వామపక్ష పార్టీలు, నీల్, లాల్ జెండాలు కలిసి పని చేయాలని ఆశించిన దళిత అణగారిన వర్గాల పక్షపాతి సీతారాం ఏచూరి అని అన్నారు. ప్రజా కంటక ప్రభుత్వాలపై తన వాగ్ధాటితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ముచ్చెమటలు పట్టించిన, సీతారాం ఏచూరి మరణం పట్ల ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ జోహార్లు అర్పించారు.

# పౌష్టికాహారంతోనే తల్లి, బిడ్డ క్షేమం

*బోయినిపల్లి, ప్రభాత వార్త:*

అంగన్‌వాడీ కేంద్రాల్లో అందిస్తున్న పౌష్టికాహారంతోనే తల్లి, బిడ్డ క్షేమంగా ఉంటారని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ నిర్మల కోరారు. గురువారం బోయినిపల్లి మండలం అనంతపల్లిలో పోషణ అభిమాన్ లో భాగంగా చిన్నారులకు బాలింతలు, గర్భిణీలకు అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే పౌష్టికాహారం పై అవహగణ కల్పించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ మాట్లాడుతూ.... అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే పౌష్టికాహారాన్ని విధిగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త జి. భారతి, ఆశ వర్కర్ జి. లత, ఏఎన్ఎం బి. సరిత లు పాల్గొన్నారు.



# ఖరాబైన కల్వర్టు

**-- బస్సు రాక నిలిచిన విద్యార్థుల చదువులు....!!!**

*మల్యాల, ప్రభాత వార్త:*

ఆ కల్వర్టు ఎన్నో ఏళ్ళుగా శిథిలావస్థకు చేరినప్పటికి పట్టింపు లేకపోవడంతో చివరికి ఆ ఎఫెక్ట్ కావడం రెండు ఊర్ల విద్యార్థుల పై పడింది. వివరాల ప్రకారం.... మల్యాల మండల కేంద్రం నుండి బలవంతపూర్ కు వెళ్ళే దారిలో గల సర్వాపూర్ వద్ద కల్వర్టు చెడిపోయింది. దీని మరమత్తు పనులు కూడా చేపట్టక పోవడంతో ప్రాణాలు అరచేతులో పెట్టుకోని వాహనదారులు ప్రయాణించాల్సి వస్తుంది. కాగా దీని మరమ్మత్తు కోసం ఇటీవల తెప్పించిన పైపులను రోడ్డు మధ్యలోనే వదిలివేయడం వల్ల మరింత రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో పాఠశాలకు వచ్చే బస్సులు, ఇతర వాహనాల భారీ వర్షాలతో అధికాస్త కుంగిపోవడంతో ఆ మార్గం కూడా వెళ్ళలేని పరిస్థితి నెలకొంది. దీంతో ప్రైవేట్ పాఠశాలలతో



పాటు నూకపల్లి మోడల్ స్కూల్ కు వెళ్ళే సర్వాపూర్, బలవంతపూర్ గ్రామాలకు చెందిన విద్యార్థులకు ఎఫెక్ట్ కలుగుతుంది. గురువారం రోజు ఆర్టీసి బస్సు కూడా ఈ రోడ్డులో బస్సు నడపడం కష్టమని నిలిపివేశారు. దీంతో పాఠశాలకు విద్యార్థులు ఇంటికే పరిమితమయ్యారు. అధికారులు ఇప్పటికైనా తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టాలని బలవంతపూర్ మాజీ ఎంపిటిసి సంఘని రవి కోరారు.

# గణేష్ నిమజ్జనంకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**- మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు**

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

గణేష్ నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు అన్నారు. గురువారం స్థానిక మున్సిపల్ సమావేశ మందిరంలో నిర్వహించిన సాధారణ సమావేశంలో చైర్ పర్సన్ మాట్లాడుతూ పట్టణంలో సోమవారం జరుగబోయే గణేష్ నిమజ్జనంకకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, రహదారులను శుభ్రపరచడం తోపాటు రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చివేస్తున్నామని తెలిపారు. క్రేన్ సహాయం ద్వారా గణేష్‌లను స్థానిక పెద్ద చెరువులో నిమజ్జనం చేసేందుకు ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బారికేడ్లు, లైటింగ్ సిస్టం, గత ఈతగాళ్లను అందుబాటులో ఉంచామని, మంచినీటి సదుపాయం, టెంట్లు, కుర్చీలు వేసేందుకు కౌన్సెల్ సభ్యులు ఆమోదం తెలిపారని అన్నారు. ఈ సమావేశంలో వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ, కౌన్సెలర్ పసెడ్ల మమత సంపత్, నిషాద్ రఫీక్, పారుపల్లి



జ్ఞానేశ్వరీ గుణపతి, కూకట్ల గోపి, గొట్టం లక్ష్మి మల్లయ్య అనుమల అరుణ బాబు రావు, రెవెల్లి తిరుపతి, దున్నపోతుల రాజయ్య, గుర్రాల శ్రీనివాస్, మెనేజర్ అలీముద్దీన్, సిబ్బంది పాల్గొన్నారు.

# భాయమ్మ పల్లిలో సామూహిక కుంకుమ పూజలు

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని భాయమ్మపల్లి గ్రామంలో హనుమాన్ ఆలయం వద్ద గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆలయ ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో మహిళలచే సామూహిక కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం మహా అన్న ప్రసాదం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం ఆలయం వద్ద గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని, ప్రతిరోజు ఏదో ఒక కార్యక్రమం నిర్వహిస్తూ తొమ్మిది రోజులు వేడుకలు ఘనంగా నిర్వహిస్తామని అందులో భాగంగా గురువారం మహిళలచే కుంకుమ పూజలు నిర్వహించి అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించామని వారన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని, రైతులకు అధిక పంటలు పండాలని కోరుకుమన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటి చైర్మన్ ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, యాదవ సంఘం మండల అధ్యక్షులు కావటి రాజు యాదవ్, మాజీ సర్పంచ్ లు పడాల రాజు, తెలుసురి కొమురయ్య, ఆలేటి సంపత్ రెడ్డి, కమిటి సభ్యులు దయ్యాల మల్లేష్, పడాల నరేష్, దోబిల మల్లయ్య, ఆయాల వీరేశం, మద్దూరి లింగయ్య, గిరాం సదానందం, మారం నర్సింహా రెడ్డి, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తికి మచ్చ తెచ్చిన ప్రభుత్వ ఉపాధ్యాయునికి దేహశుద్ధి

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :

తల్లిదండ్రుల తర్వాత ఉపాధ్యాయుడు దేవుడని నమ్మి విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలకు పంపితే విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ప్రభుత్వ ఉపాధ్యాయుడిని విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు గ్రామస్థులు దేహశుద్ధి చేసిన సంఘటన మండలంలోని తారుపల్లి ప్రభుత్వ పాఠశాలలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండలంలోని తారుపల్లి ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఇద్దరు ఉపాధ్యాయులు గత కొద్ది రోజులుగా విద్యార్థినులు ప్రైవేట్ పార్ట్స్ పై తాకడం, నొక్కడం వంటి చర్యలకు పాల్పడడంతో ఆ విద్యార్థినీలు తల్లిదం ట్రులకు చెప్పడంతో గురువారం పాఠశాలకు వెళ్లి ఓ ఉపాధ్యాయుడిని గదిలోకి లాకెళ్లి దేహశుద్ధి చేసి హెచ్చరించి వదిలిపెట్టారు. మరో ఉపాధ్యాయుడు విధులకు సెలవు పెట్టడంతో గ్రామస్థులు దాడి నుండి తప్పించుకో గలిగాడు. ఈ విషయమై ప్రధానోపా ధ్యాయుని వివరణ కోరగా ఉన్నతాధికారులకు వివరించినట్లు పేర్కొన్నారు. ఈ సంఘటన జిల్లా వ్యాప్తంగా విద్యార్థినీల తల్లిదండ్రులలో ఆందోళనకు గురిచేసింది. విద్యార్థినీల పట్ల కూతురు భావంతో చూడాల్సిన ఉపాధ్యాయులే కీచకులుగా ప్రవర్తించడంతో సదరు ఉపాధ్యాయులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు, గ్రామస్థులు ఉన్నతాది . కారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. అయితే గత కొన్ని రోజుల క్రితమే ఉపాధ్యాయులపై తల్లిదండ్రులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయగా మందలించినట్లు సమాచారం.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన ఇన్చార్జి డిఈవో జనార్ధనరావు

జూలపల్లి, ప్రభాతవార్త :

జూలపల్లి మండలం వడుకాపూర్ గ్రామంలో గురువారం రోజున పెద్దపల్లి జిల్లా ఇన్చార్జి విద్యాధికారి సిహెచ్.వి.ఎస్.జనార్ధనరావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. పాఠశాలలోని పదవతరగతి విద్యార్థులను ఉద్దేశించి ప్రేరణాత్మక సందేశం అందించారు. ఈ సందర్భంగా పాఠశాలలో గణితం బోధిస్తున్న ఉపాధ్యాయురాలు వి.వీణ ఎస్.ఏ(గణతం) యొక్క పూర్వ విద్యార్థి చిలుక.ప్రదీప్ ప్రస్తుతం దక్షిణ మధ్య రైల్వేలో ఉన్నత స్థాయి ఉద్యోగాన్ని నిర్వహిస్తున్న విషయాన్ని ప్రస్తావిస్తూ,వీణ అనే ఉపాధ్యాయురాలుని ప్రశంసాత్మకంగా శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులందరూ కూడా చిలుక ప్రదీప్‌ని ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థాయికి చేరుకొని తల్లిదండ్రులకు, గ్రామానికి మంచిపేరు తీసుకురావాలని విద్యార్థు లకు ఉత్తేజ పూరితమైన సందేశం అందించారు.



పాఠశాల ప్రధానోపాధ్యాయులు దూస.రమేష్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలి

ఎలిగేడు, ప్రభాతవార్త :

గర్భిణీలు బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల పుట్టబోయే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని ఐసిడిసి సూపర్వైజర్ లక్ష్మీ అన్నారు. గురువారం ఎలిగేడు మండలం నర్సాపూర్ అంగన్వాడీ కేంద్రం టు ర్యాకెల్‌దేవ్‌పల్లి అంగన్వాడీ కేంద్రాల్లో ఎస్ఎస్ఎఫ్‌పి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లల యొక్క ఎత్తు బరువులను చూసి బలహీనంగా ఉన్న పిల్లల తల్లులకు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం గర్భిణీల బాలింతల సంరక్షణ కోసం పౌష్టికాహారాన్ని అందిస్తుందని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్య కర్తలు సూర్యకళ, ఓదేశ్వరి, పుష్పలత, ఏఎన్ఎం శారధ, ఆశ, లతలతో పాటు గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు.



## పెద్దపల్లి వార్త

పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

# రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఆల్ఫోర్స్ విద్యార్థి

**- అభినందించిన అధినేత నరేందర్ రెడ్డి**

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



తెలంగాణ రాష్ట్ర ఖోఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే 34వ సబ్ జూనియర్ పోటీల్లో పాల్గొనే ఉమ్మడి కరీంనగర్ జిల్లా జట్టుకు సుల్తానాబాద్ పట్టణానికి చెందిన ఆల్ఫోర్స్ విద్యార్థి నాంపల్లి సిద్ధార్థ ఎంపికయ్యాడని ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి ఎంపికైన విద్యార్థి సిద్ధార్థను ప్రత్యేకంగా అభినందిస్తూ నేటి నుంచి 15వ తేదీ వరకు హైదరాబాద్‌లోని మౌలాలీలో జరుగనున్న పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. ఇటీవల ఉమ్మడి కరీంనగర్ జిల్లా జట్టు ఎంపిక పోటీల్లో సిద్ధార్థ అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడని, రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్‌తోపాటు అధ్యాపక బృందం తదితరులున్నారు.

# గోమాతను పూజిస్తే కోటి జన్మల ఫలం

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



గోమాతను పూజిస్తే కోటి జన్మల ఫలం దక్కుతుందని పండితులు శంకర్ శర్మ అన్నారు. పట్టణంలోని గాంధీ నగర్ వినాయకుని మండపం వద్ద వినాయక ఉత్సవ కమిటీ, కౌన్సెలర్ అనుమాల అరుణ బాబురావు ఆధ్వర్యంలో గోపూజ కార్యమ్రాన్ని ఏర్పాటు చేయగా, భక్తులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని, గోవు చుట్టూ ప్రదక్షణలు నిర్వహించి, పండితులు శంకర్ శర్మ వేద మంత్రోచ్ఛరణల మధ్య గోవుకు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గాంధీ నగర్ ఉత్సవ కమిటీ నాయకులు మేడి శ్రీనివాస్, మేడి శ్రీధర్, దేవరకొండ సన్నీ, సముద్రాల విష్ణు, గుంటి సాయి, అనుమాల సూరజ్, చిలగాని సందీప్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 17న ప్రజా పాలన దినోత్సవం

**- స్వీట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే విజ్జన్న**

ఓదెల, ప్రభాత వార్త:



భారతదేశంలో తెలంగాణను విలీనం చేసిన సెప్టెంబర్ 17న ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవంగా జరుపుతామని సిఎం రేవంత్‌రెడ్డి ప్రకటించడంతో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రం రావడం కోసం తన వంతుగా ఉద్యమం చేసిన తెలంగాణ ఉద్యమకారుడు గుండేటి ఐలయ్య యాదవ్ కు స్వీట్లు తినిపించి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల కష్టం వల్లనే రాష్ట్రం ఏర్పడిందని ఉద్యమకారులకు సముచిత స్థానం కల్పించి వారి సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ళ సుమన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు అంతటి అన్నయ్య గౌడ్, జైపాల్ రెడ్డి, తిప్పారపు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

చొప్పదండి వార్త

# సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

**చొప్పదండి ప్రభాతవార్త:**
రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర రవాణాశాఖమంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ చేనేత జౌళిశాఖమంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం చిత్రపటాలకు మండల వస్త్రోత్పత్తి సంఘం, కార్మిక సంఘం, చేనేత సహకార సంఘాల ఆద్వర్యంలో పాలాబిషేకం నిర్వహించారు. ఈ మేరకు హైద్రాబాద్‌లో ఇండియన్‌ఇనిస్టూట్యూట్ ఆఫ్ టెక్స్‌టైల్ హాండ్‌లూమ్ టెక్నాలజి సంస్థకు స్వాతంత్ర్య సమరయోదుడు స్వర్గీయ కొండలక్ష్మణ బాపూజి పేరు పెట్టినందుకు, నేతన్నలకు ముప్పైకోట్ల రూపాయల రుణమాఫీ చేసి ఈ సంవత్సరం ఒక కోటి ముప్పై లక్షల చీరెలు అర్డరు ఇచ్చినందుకు పాలాబిషేకం నిర్వహించారు. చేనేతకు చేయూత పథకం క్రింద 290 కోట్లతో నేతన్నల కోసం పెండింగు బిల్లులతో కలిపి మొత్తం 355 కోట్లు విడుదల చేయడం హర్షనియమన్నారు. వృత్తిమీద ఉన్నన్ని రోజులు ఐదు లక్షల ఇన్సురెన్స్ వర్తింప జేయడం గొప్ప విష యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అద్యక్షులు ఎన్నం మునిందర్,



ప్రధాన కార్యదర్శి ఇప్పనపల్లి రాజేశం, గౌరవ అద్యక్షులు ఎలిగేటి శ్రీనివాస్, ఉపాధ్యాక్షులు అనుమండ్ల లక్ష్మిరాజం, మేర్గు ఒదేలు, ఎలిగేటి గంగరాజు, చెట్టిపల్లి రాజకొమురెల్లి, ఎనగందుల మల్లేశం, చెట్టిపల్లి వెంకటస్వామి, కట్ల నాగరాజు, కార్మిక సంఘం అద్యక్షులు ఎలిగేటి క్రిష్ణహరి, మారంపల్లి నాగ బూషణం, దూస నర్సింగం, చిట్యాల సత్యనారాయణ, సహకార సంఘం అద్యక్షులు అనుమండ్ల నర్సయ్య, మేనేజర్ సిరిపురం జనార్ధన్, పెంటి భూమయ్య, చేనేత కార్మికులు అసాములు, తదితరులు పాల్గోన్నారు.

# అంగన్‌వాడిలో ప్రాథమిక విద్యపై అవగాహన

**చొప్పదండి ప్రభాతవార్త:**



చొప్పదండి పట్టణంలోని అంగన్‌వాడి సెంటర్ 7 లో పోషణమాసం కార్యక్రమంలో భాగంగా పూర్వ ప్రాథమిక విద్యపై అవగాహన కల్పించారు. ఐసిడిఎస్ ఆద్వర్యంలో పోషణమాసం కార్యక్రమాన్ని నిర్వహించగా సూపర్‌వైజర్ రమాదేవి పాల్గోని పోషకాహార ప్రాముఖ్యత కిచెన్ గార్డెన్, రక్తహీనత, పూర్వ ప్రాథమిక విద్యపై అవగాహన గర్బిణి స్త్రీలకుశ్రీమంతాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడి ఉపాధ్యాయిని స్వరూప, ఆర్‌పిలు పుష్ప, సాజిద, చంద్రకళ, లావణ్య, ఆశ వర్కర్ శ్రీలత పలువురు తల్లులు హాజరు అయ్యారు.

# కాట్నపల్లిలో గణనాథునికి విశిష్ట పూజలు

**చొప్పదండి ప్రభాతవార్త:**



మండల పరిదిలోని కాట్నపల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథునికి విశిష్ట పూజలను నిర్వహించారు. చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం కుమారుడు యోజిత్ జన్మదినం సందర్బంగా మాజీ ఎంపిటిసి కట్టెకోల తార లక్ష్మణ్ ప్రత్యేక పూజలను నిర్వహించి అన్నదానాన్ని నిర్వహించారు. యోజిత్ అయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సామాజిక వర్గం భక్తులు అధిక సంఖ్యలో పాల్గోన్నారు.

# మారుతి నగర్ లో మహా అన్నదానం



**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట మున్సిపల్ పరిధీలోని మారుతి నగర్ 8వ వార్డులో గల పంచముఖ హనుమాన్ వెల్ఫేర్ సొసైటి ఆధ్వర్యం లో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సుమారు 400 మంది ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ అన్నదాన కార్య క్రమానికి దాతగా వార్డుకు చెందిన పనికరి స్రవంతి మహేష్ కుమారుడు మహేదేవ్ యాదవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.... నవరాత్రులు పూజలు అందుకోని గణనాథుని వద్ద అన్నదానం పెట్టడం అదృష్టంగా భావిస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యుత్ ఉద్యోగులు నల్లబ్యాడ్జీలతో నిరసన



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** ఎస్సి, ఎస్టి అసోసియేషన్ విద్యుత్ హుజురాబాద్ సబ్ డివిజన్‌లో అంచ్ హావర్ డిమాంస్ట్రేషన్ కార్య క్రమం నిర్వహించారు. ఎస్సి, ఎస్టి ఎలక్రిసిటి ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ ఆధేశాల మేరకు గురువారం విద్యుత్ సబ్ డివిజన్ ఉద్యోగులు నల్లబ్యాడ్జిలతో నిరసన తెలిపారు. ముఖ్య అతిథిగా ఎస్సి ఎస్టి విద్యుత్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఆనందం హజరైయ్యారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఎస్సి, ఎస్టి ఉద్యోగుల పదోన్నతులలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ విధానానికి బదులు మెరిట్ కమ్ సీనియారిటీ విదానాన్ని మెయిన్ పవ్ హౌస్, సర్కిల్ ఆఫీస్‌లలో విద్యుత్ శాఖ యజమాన్యాలు అవలంబిస్తున్న తీరుకు వ్యతిరేకంగా విద్యుత్ శాఖ ఉద్యోగులు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. మన హక్కులను మనం కాపాడుకోవాలి.. లేకపోతు మనం మన భావితరాల హక్కులను కోల్పోయే పరిస్థితి వస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో ఎస్సి ఎస్టి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు అంబాల వెంకటేష్, హుజురాబాద్ డివిజన్ అధ్యక్షులు మారెపల్లి సంజీవరావు, ప్రదాన కార్యదర్శి సొల్లు లక్ష్మణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రైతు వేణుగోపాల్, నాయకులు రాములు, సంపత్‌కుమార్, సాంబమార్తి, మోహాన్, సుమన్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఈక్యూబేర్ వ్యవస్థను రద్దు చేయాలి.. ఎస్‌టియు

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** దీర్ఘకాలికంగా ఉపాధ్యాయులకు సంబంధించి కోట్లాది రూపాయలు ఈక్యూబేర్‌ల్లో పెండింగ్‌లో ఉన్నాయని, ఈక్యూబేర్ వ్యవస్థను రద్దు చేసి గతంలో మాదిరిగానే వెంటనే ఉపాధ్యాఉల పెండింగ్ బిల్లులను సత్వరం మంజూరు చేయాలని ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు పిఆర్ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులు కట్ట రవీంద్రాచారిలు గురువారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. రాష్ట్ర కార్యదర్శి సాన కిషన్‌తో కలిసి ఇల్లంతకుంట మండలంలోని ఇల్లంతకుంట, కనగర్తి, టేకుర్తి, బూజునూరు, సిరిసేడు, మల్యాల, రాచపల్లి, చిన్నకోమిటిపల్లి, సీతంపేట, శ్రీరాములపల్లిలలోని పలు పాఠశాలలో సభ్యత్వ క్యాంపెయినింగ్ నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల జిపిఎస్ పార్ట్ ఫైనల్, లోన్లు, సరెండర్ లీవ్, మెడికల్ బిల్లుకు సంబంధించి చాలా బిల్లులు ఈక్యూబేర్‌లో పెండింగ్‌లో ఉన్నాయని వాటిని చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. పిఆర్సీ నివేదికను వెంటనే బహిరంగ పరిచి, ఉపాధ్యాయ, ఉద్యోగ, పెన్షనర్లకు మెరుగైన పిఆర్సీలు అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న డిఏలను తక్షణమే చెల్లించాలని వారు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కోట శ్యాంకుమార్, నాయకులు రజాక్‌పాషా, పురుషోత్తం మూర్తి, రవినాయక్, కందుగుల రవి, రామలక్ష్మి, కౌసల్య, తిరుపతిలతో పాటు పలువురు పాల్గొన్నారు.



# గణనాథునికి ప్రత్యేక పూజలు

**చొప్పదండి ప్రభాతవార్త:**



చొప్పదండి పట్టణంలోని ఆరవ వార్డులో నెలకొల్పిన వినాయక మండపంలో గణనాథునికి ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ మేరకు జ్ఞాన సరస్వతి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ బాష్యం నవీన్‌కుమార్ మండపంలో పూజ కార్యక్రమాలను నిర్వహించారు. భగత్ సింగ్ యూత్‌క్లబ్ ఆద్వర్యంలో మండపాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్బంగా సిరిపురం అక్షిత శ్రీనివాస్ దంపతులు, సిరిపురం క్రిష్ణహరి పూజ కార్యక్రమాల్లో పాల్గోన్నారు.

# రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్‌కు ఎంపికైన శ్రీచైతన్య విద్యార్థి



**చొప్పదండి ప్రభాతవార్త:** చొప్పదండి పట్టణంలోని శ్రీచైతన్య జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థి రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్‌కు ఎంపికయ్యారని కరస్పాండెంట్ అమిరి శెట్టి రత్నాకర్ రెడ్డి ప్రిన్సిపాల్ డైరెక్టర్ గుండేటి వెంకట రమణ తెలిపారు. ఈ మేరకు కళాశాలకు చెందిన పెద్దెల్లి శ్రీహరి సాఫ్ట్‌బాల్ జిల్లా స్థాయిలో విజయం సాధించి రాష్ట్రస్థాయి ఎస్‌జిఎఫ్ క్రీడలకు అర్హత సాధించినట్లు తెలిపారు. జాతీయ స్థాయిలో కూడా ప్రతిభ కనబర్చాలనికాంక్షించారు. తమ పాఠశాలలో విద్యతోపాటు క్రీడలపై కూడా విద్యార్థులకు అవగాహన కల్పించి జాతీయ రాష్ట్రస్థాయికి పంపిస్తున్నామని కళాశాల యాజమాన్యం తెలిపారు. ఈ సందర్బంగా జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి, వ్యాయమ ఉపాధ్యాయులు కె. కృష్ణకు క ృతజ్ఞతలు తెలిపారు.

# నిత్య అన్నప్రసాదం కోసం శాశ్వత చందా



**చొప్పదండి ప్రభాతవార్త:** చొప్పదండి పట్టణంలోని భక్త మార్కండేయ సంఘానికి నిత్య అన్నప్రసాదం కోసం చొప్పదండి పట్టణానికి చెందిన బీమానాథుని సత్యనారాయణ తిరుమల మెడికల్ స్టోర్ వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం శాశ్వత చందాగా 51101/- రూపాయలు అందజేశారు. బీమ నాథుని సత్యనారాయణకు భక్త మార్కండేయ పద్మశాలి సంఘం అద్యక్షులు మచ్చ రమేష్ కృతజ్ఞతలు తెలిపారు. నూతనంగా నిర్మించే మార్కండేయ టెంపుల్ అభివృద్ది కోసం దాతలు ముందుకు రావాలని సంఘం అభివృద్దికోసం అందరూ పాటుపాడాలని కోరారు. శాశ్వత చందా అందజేసిన బీమానాథుని సత్యనారాయణను పలువురు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాక్షులు దూస రవి, ప్రధాన కార్యదర్శి చిందం శ్రీనివాస్, కోశాధికారి చిందం భూపతి, దూస మురళి, గౌడ అనంద్, సాదుల కనుకయ్య, రుద్దుల మల్లేశం, ఎనగందుల వెంకటేశం, దూస రమేష్, దూస చంద్రమౌళి, తదితరులు పాల్గోన్నారు.

# ర్యాగింగ్ చేయడం చట్టరీత్యా నేరం

**- గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకోవద్దు**

**- జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ ఐపిఎస్**

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



ర్యాగింగ్ చేయడం చట్టరీత్యా నేరమని జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ ఐపిఎస్ విద్యార్థులకు సూచించారు. గురువారం వేములవాడ పట్టణ పరిధిలోని స్థానిక ఫంక్షన్ హాల్ లో మహిళల రక్షణ, ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలపై పాలిటెక్నిక్, డిగ్రీ, జెఎన్‌టిహెచ్‌యు కళాశాలల విద్యార్థిని, విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిధిగా జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ ఐపిఎస్ హాజరై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ..... విద్యా సంవత్సరం ప్రారంభమైందని, అన్ని విద్యాసంస్థల్లో యాంటీ ర్యాగింగ్ కమీటీలు ఏర్పాటు చేసి ర్యాగింగ్ మొదటి దశలోనే కట్టడి చేయాలని, కళాశాల యాజమాన్యాలు విద్యార్థుల అలవాట్లను, నడివడికను ఎప్పటికప్పుడు గమనించాలని తెలిపారు. విద్యార్థులు ర్యాగింగ్ చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని, తోటి విద్యార్థులతో అసభ్యంగా ప్రవర్తించడం, వారిని ఇబ్బందులకు గురి చేయడం మంచి విద్యార్థి లక్ష్యం కాదని తెలిపారు. విద్యార్థులు సీనియర్స్, జూనియర్స్ అనేది లేకుండా స్నేహపూర్వకంగా కలిసి మెలిసి విద్యను అభ్యసించి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలని సూచించారు. ర్యాగింగ్ చేయడం నేరమని, ఎవరైనా ర్యాగింగ్ కు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ర్యాగింగ్ కు పాల్పడే వారి వివరాలను డయల్ 100 కు తెలియజేసి సమాచారం అందించాలని అన్నారు. గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు లాంటి వ్యసనాలకు బానిసై విద్యార్థులు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. విద్యార్థినీలు మహిళలు మౌనం వీడి ముందుకు వచ్చి సమస్యలు పరిష్కరించుకోవాలని, నిర్భయంగా ముందుకు వచ్చి మీ సమస్యలను చెప్పుకున్నాప్పుడు మరింత భద్రత కల్పించగలువుతామని, మహిళలు, విద్యార్థినీలు జిల్లా షీ టీమ్ నెంబర్ 8712656425 కు ఫిర్యాదు చేసినచో వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అన్నారు. ఈ సమావేశంలో సిఐ వీర ప్రసాద్, ఎస్ఐ లు రమేష్, అంజయ్య, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శంకర్, జెఎన్‌టిహెచ్‌యు కళాశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ చారి, షీ టీం సిబ్బంది, భరోసా సెంటర్ సిబ్బంది, కళాశాలల యాజమాన్యం, విద్యార్థిలు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో నిమజ్జన ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

**-- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**-- వేములవాడ గుడి చెరువు, ఇతర స్థలాల్లో ఏర్పాట్ల పరిశీలన**

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:

భక్తిశ్రద్ధలతో వినాయక నిమజ్జన ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈనెల 16న వేములవాడలో వినాయక నిమజ్జన ఉత్సవాన్ని నిర్వహించనుండగా వేములవాడ రాజ రాజేశ్వర స్వామి ఆలయ గుడి చెరువులో చేస్తున్న ఏర్పాట్లను గురువారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పి అఖిల్ మహాజన్, ఆయా శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వం సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. పోలీస్ అధికారుల సూచనలు మండపాల నిర్వాహకులు, యువత, ప్రజా ప్రతినిధులు పాటించి సహకరించాలని కోరారు. ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో చేసుకోవాలని పిలుపునిచ్చారు. పోలీస్ శాఖ నిబంధనల మేరకు రెండు సౌండ్ బాక్స్‌లు పెట్టుకోవాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మున్సిపల్, సెస్, మత్స్య, పోలీస్ తదితర శాఖల అధ్వర్యంలో చేపట్టే ఏర్పాట్ల పై చర్చించారు. కావాల్సిన క్రేన్స్, జేసిబిలు, విద్యుత్ దీపాలు, నీటి సదుపాయం కల్పించాలని కమీషనర్ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అన్ని మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా నిర్ణీత సమయానికి తరలించి సహకరించాలని కోరారు.



మత్స్యశాఖ ఆధ్వర్యంలో సిబ్బందిని నియమించి లైఫ్ జాకెట్లు సమకూర్చాలని, ఎక్సైజ్, అగ్ని మాపక శాఖలు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రామ తీర్థపు మాధవి, వైస్ చైర్మన్ బింగి మహేష్, వేములవాడ ఏఎస్పి శేషాద్రిని రెడ్డి, ఆర్‌డివో రాజేశ్వర్, రాజరాజేశ్వర స్వామి దేవాలయం ఈవో వినోద్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ సంపత్ రెడ్డి, తహశీల్దార్ మహేష్, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుడి కృపాకటాక్షలు ప్రజలందరిపై ఉండాలి

చందుర్తి, ప్రభాతవార్త.



వినాయకుడి కృపాకటాక్షలు ప్రజలందరిపై ఉండాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వేడుకున్నారు. గణేష్ నవరాత్రుత్సవాలను పురస్కరించుకొని చందుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో గురువారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విఘ్నేశ్వరుడి కృపాకక్షాటలతో పాడి పంటలు పండి రైతులందరూ సుబిక్షంగా ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్ ప్రారంభించారు. మండల ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, నాయకులు పులి సత్యం గౌడ్, గొట్టే ప్రభాకర్, దారం చంద్రం, పుల్కం మోహన్, ముస్కు ముకుంద రెడ్డి, కనక రాజు, పోంచెట్టి శంకర్ తదితరులున్నారు.

## గోల్డెన్ యూత్ వారి గణపతి నవరాత్రి ఉత్సవాల భాగంగా సత్యనారాయణ వ్రతాలు

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :

జిల్లా కేంద్రంలోని బైపాస్‌రోడ్డులోని గోల్డెన్ యూత్ వారి గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం సామూహిక శ్రీసత్యనారాయణ స్వామి వ్రతాలు ఘనంగా నిర్వహించారు.సుమారు వందమంది పూజలో కూర్చున్నారు.భక్తులు అందరికీ బిక్ష,అల్పాహారం రెండు పూటలా,సకల సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వహకులు మీడియా ప్రతినిధి తవుటు రాంచంద్రంకు తెలిపారు.ఈ కార్యక్రమంలో అర్చకులు భాను ఆచార్య బృందం,నిర్వహకులు దీక్షా స్వాములు పాల్గొన్నారు.






## సహకార సంఘంలో రైతులకు నష్టం జరగకుండా చూడాలి

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో రైతులకు మళ్లీ ఇబ్బందులు తలెత్తుతున్నాయని చందుర్తి సింగల్ విండో వైస్ చైర్మన్ పుల్కం మోహన్ అన్నారు. గురువారం చందుర్తి ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుంచి రైతులు రుణాల పేరిట తీవ్రంగా నష్టపోయారని, రైతులకు రుణ మాఫీ జరగగా డబ్బులు తీసుకుంటున్న రైతులకు మిత్తి వివరాలు తెలపకపోవడంతో కొత్త రునంలో కోతలు విధిస్తున్నారని, దీంతో రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల రుణాల, మిత్తి వివరాలను స్పష్టంగా తెలపాలని, మిత్తి డబ్బులను తీసుకొని రశీదు ఇచ్చిన అనంతరం రుణం ఇవ్వాలని అన్నారు. తద్వారా రైతుకు ఎలాంటి నష్టం జరగదని అన్నారు. అలాగే డైరెక్టర్ల సంతకం లేకుండా సంఘం సిబ్బంది ఇష్టానుసారంగా రుణాలు ఇస్తున్నారని అన్నారు. 15 రోజుల నుంచి రైతులు రుణం కోసం దరఖాస్తు చేసిన ఇవ్వడం లేదని అన్నారు. ఇప్పటికైనా రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చూడాలని అన్నారు. ఈసమావేశంలో సంఘం డైరెక్టర్ పుల్కం లచ్చయ్య, కాంగ్రెస్ నాయకులు చంటి ప్రసాద్ తదితరులున్నారు.

## జాతీయ పక్షిని కాపాడిన ఫారెస్ట్ అధికారులు

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండల కేంద్రంలో పెద్దమ్మ ఆలయ శివారులో వ్యవసాయ బావిలో పడ్డ జాతీయ పక్షి (నెమలి)ని ఫారెస్ట్ అధికారులు కాపాడారు. రెండు రోజుల క్రితం వ్యవసాయ బావిలో నెమలి పడటంతో ఇది గమనించిన స్థానిక రైతులు, అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో గురువారం సంఘటన స్థలానికి ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రాజశేఖర్, సిబ్బంది సలీం, శంకర్ చేరుకొని, వ్యవసాయ బావి నుంచి నెమలిని బయటకు తీసి ప్రథమ చికిత్స చేసి, అటవీ ప్రాంతంలో వదిలి పెట్టారు.

## ఆరోగ్యంపై అంగన్‌వాడీ కేంద్రాలు ప్రత్యేక శ్రద్ధ

**- ఐసిడిఎస్ సూపర్ వైజర్ శంకరమ్మ**

చందుర్తి, ప్రభాతవార్త.

చిన్నారుల, గర్భవతుల, బాలింతల ఆరేఒగ్యంపై అంగన్‌వాడీ కేంద్రాలు ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ఐసిడిఎస్ సూపర్ వైజర్ శంకరమ్మ అన్నారు. చందుర్తి మండలం మల్యాల గ్రామంలో పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు ఆట పాటల ద్వారా పూర్వ ప్రాథమిక విద్య అందిస్తున్నట్లు తెలిపారు. అంగన్‌వాడీ యొక్క సేవల గురించి చిన్నారుల తల్లులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. పోషణ అభియాన్‌లో భాగంగా ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ ఉపాధ్యాయులు జ్యోతి, మంజూల, సంధ్య తల్లులున్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**- ముత్తారం ఎంపిడిఓ ఎం.సురేష్**

**- సీతంపేట అంగన్‌వాడీ కేంద్రం, అడవీ శ్రీరాంపూర్ జడ్పిహెచ్ఎస్‌లో తనిఖీలు**

ముత్తారం, ప్రభాతవార్త.

విద్యార్థులకు నాణ్యతతో కూడిన మధ్యాహ్న భోజనం అందించాలని ముత్తారం ఎంపిడిఓ ఎం.సురేష్ సూచించారు. ముత్తారం మండలంలోని సీతంపేట గ్రామంలో గల అంగన్‌వాడీ కేంద్రాన్ని, అడవీ శ్రీరాంపూర్ గ్రామంలోని



జడ్పిహెచ్ఎస్‌ను గురువారం తనిఖీ చేశారు. అడవీ శ్రీరాంపూర్ జడ్పిహెచ్ఎస్‌లో మధ్యాహ్న భోజనం నాణ్యతను ఆయన పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యతతో కూడిన భోజనాన్ని అందించాలని నిర్వహకులకు సూచించారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల సంఖ్య, హాజరు రిజిస్టర్‌ను ఈ సందర్భంగా ఎంపిడిఓ పరిశీలించారు. అలాగే సీతంపేటలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారుల సంఖ్య తెలుసుకొని, రిజిస్టర్‌ను పరిశీలించారు. చిన్నారులకు అందించే పోషకాహారాన్ని సక్రమంగా అందించాలని సూచనలు చేశారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు**

**- అడవీ శ్రీరాంపూర్ వైద్య శిబిరం**

ముత్తారం, ప్రభాతవార్త.



వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు సూచించారు. ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ గ్రామంలో గురువారం మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి 120 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో 30 మంది జ్వరపీడితులను గుర్తించినట్లు తెలిపారు. 50 మందికి సిబిపి పరీక్షలు నిర్వహించామని, అదేవిధంగా 35 మందికి మలేరియా టెస్ట్‌లు చేశామని, 42 మందికి రాండమ్ బ్లడ్ షుగర్ టెస్ట్‌లు నిర్వహించామని తెలిపారు. 8 మందికి డెంగ్యూ టెస్ట్‌లు నిర్వహించగా, అందరికీ నెగిటివ్ వచ్చినట్లు తెలిపారు. అనంతరం గ్రామంలో సందర్శిస్తూ ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బందిరమేష్, రమాదేవి, శ్రీనివాస్, దీప్తి, సునీత, రజిత, శశికళ, జ్యోతి తదితరులున్నారు.

## మండలానికి 108 సేవలందించాలని కలెక్టర్‌కు వినతి

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలానికి 108 అంబులెన్స్ సేవలందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షకు ముత్తారం మండల కాంగ్రెస్ నాయకులు గురువారం వినతి పత్రాన్ని అందించారు. మండలంలో 108 సేవలు లేని కారణంగా ఏదైనా సమయంలో అత్యవసరమ సమయంలో వైద్య సేవల కోసం ప్రజలు ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సి వస్తుందని, ఈ క్రమంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వైద ్య పరికరాలతో కూడిన 108 అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉంటే ఏదైనా అత్యవసరమైనప్పుడు ఉపయోగంగా ఉంటుందని, 108 సేవలను ముత్తారం మండలానికి అందించాలని వారు కలెక్టర్‌ను కోరారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారని నాయకులు తెలిపారు. వినతి అందించిన వారిలో కాంగ్రెస్ మహిళా మండల అధ్యక్షురాలు గోవిందుల పద్మ, కాంగ్రెస్ నాయకులు గోవిందుల ఆనంద్, దుండె రాజేందర్ తదితరులున్నారు.

## గణేష్ నిమజ్జన వేడుకల్లో డిజెలు నిషిద్ధం

**- అతిక్రమిస్తే చర్యలు తప్పవు**

**- ముత్తారం ఎస్ఐ జి.నరేష్**

**- 5గురు డిజె నిర్వహకుల బైండోవర్**

ముత్తారం, ప్రభాతవార్త.



గణేష్ నిమజ్జన వేడుకల్లో డిజెలు నిషిద్ధమని ముత్తారం ఎస్ఐ జి.నరేష్ తెలిపారు. గణేష్ నవరాత్రుత్సవాలను పురస్కరించుకొని డిజె సౌండ్ సిస్టంలను వాడవద్దని ముందస్తుగా మండలంలోని 5 మంది డిజె నిర్వహకులను ముత్తారం తహశీల్దార్ సుమన్ ముందు గురువారం బైండోవర్ చేసినట్లు ముత్తారం ఎస్ఐ జి.నరేష్ తెలిపారు. అనంతరం వారికి పోలీస్ స్టేషన్‌లో కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గణేష్ నిమజ్జన వేడుకల్లో నిషేధిత డిజె సౌండ్ సిస్టంతో ఊరేగింపు చేయవద్దని, భక్తిశ్రద్ధలతో సంప్రదాయ నృత్యాలతో, భజన ఆట పాటతో శోభయాత్రను ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. ఎక్కడైనా డిజె సౌండ్ బాక్స్‌లతో శోభయాత్ర నిర్వహిస్తేన డిజెను సీజ్ చేసి, నిర్వహకులపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. మండల నిర్వహకులకు పోలీసులకు సహకరించాలని, శాంతి భద్రతలకు ఎవరైనా విఘాతం కలిగిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు.

## వాటర్ ట్యాంక్ చుట్టూ పెరిగిన పిచ్చి మొక్కలు

**- పట్టించుకోని అధికారులు**

**- శాలగుండ్లపల్లి మంచినీటి ట్యాంక్ దుస్థితి**

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం పారుపల్లి పంచాయతీ పరిధి శాలగుండ్లపల్లి గ్రామ ప్రజలకు మంచినీటిని అందించే వాటర్ ట్యాంక్ చుట్టూ పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగాయి. అంతేగాకుండా వాటర్ ట్యాంక్ చుట్టూ మురుగు నీరు చేరడంతో పారిశుద్ధ్యం లోపించి, దోమలు, ఈగలు స్వైర విహారం చేస్తున్నాయి. ఈ క్రమంలో మంచినీటి వాటర్ ట్యాంక్‌లో దోమలు లార్వా పెట్టే అవకాశాలు కూడా లేకపోలేదు. దీంతో ప్రజలు సీజనల్ వ్యాధుల బారీన పడే అవకాశాలు కూడా ఉన్నాయి. పరిస్థితి ఈ విధంగా ఉన్న అధికారులకు ఎన్నిమార్లు చెప్పిన పట్టించుకోవడం లేదని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఏపుగా పెరిగిన మొక్కలను తొలగించి, వాటర్ ట్యాంక్ చుట్టూ పారిశుద్ధ్యం పనులను చేపట్టాలని కోరుతున్నారు.

# మంథని వార్త



## అక్రమాలను అడ్డుకున్నందుకే తనపైన తప్పుడు కేసు పెట్టారు

మంథని - ప్రభాతవార్త



మంథని మున్సిపల్ పరిధిలో జరుగుతున్న పలు అక్రమాల గురించి ప్రశ్నించి న్యాయస్థానాల్లో కేసులు వేసినందుకు తనపైన ప్రతిపక్షపార్టీ మాజీ ఎమ్మెల్యే ్య ప్రోత్సాహంతో అదేపార్టీకి చెందిన వ్యక్తిద్వార కొందరు తనపైన తప్పుడు ఫిర్యాదు చేయించారని డిసిసి అదికార ప్రతినిధి ఇనుముల సతీష్ ఆరోపించారు. గురువారం ఆయన మాట్లాడుతూ తనపైన ఫిర్యాదు చేసిన వ్యక్తి నిర్మాణం చేసిన ఇంటిపైన తాను ఏలాంటి ఫిర్యాదు చేయలేదని ఏవిధంగా డబ్బులు అడగలేదని మున్సిపల్ యంత్రాంగం పనులు అడ్డుకుంటే దానిని తనపైన రుద్ది లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ఆయన పేర్కొనారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో కొంతమంది ఉద్దేశపూర్వకంగా బిసి అయిన తనను రాజకీయంగా దెబ్బతీయటానికి తనపైన తప్పుడు పిర్యాదు చేయించారని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హాయంలో నడిరోడ్డుపైన హత్యలు జరిగిన నేపథ్యంలో నా ప్రాణరక్షణ కోసం గత ప్రభుత్వ హాయాంలో తనకు గన్‌మెన్ సౌకర్యం కల్పించగా ప్రస్తుతం తనపై తప్పుడు కేసులు పెట్టించటమే కాకుండా పాతకేసులను చూపెట్టి గన్‌మెన్ సౌకర్యం తొలగించి తనను అంతమొందించాలనే కుట్ర జరుగుతుందని ఆరోపించారు. ఎవరెన్ని కుట్రలు చేసినా ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు, శ్రీనుబాబు నాయకత్వంలో మరింత చురుగ్గా కాంగ్రెస్ కార్యకర్తగా పనిచేస్తానని అదేవిధంగా వారి పరువు మర్యాదలకు భంగ కల్గించబోనని తనపైన చేసిన ఆరోపణలను నిరూపిస్తే దేనికైన సిద్దమని ఆయన పేర్కొన్నారు.

## 68వ మండల స్థాయి ఎస్‌జిఎఫ్ క్రీడోత్సవాలు ముగింపు


బీర్‌పూర్, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం కొల్వాయి గ్రామంలోని అక్షర హైస్కూల్లో 68వ మండల స్థాయికి ఎస్‌జిఎఫ్ క్రీడ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని క్రీడలలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి గెలిచిన పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు అక్షర హైస్కూల్ యాజమాన్యం బహుమతులు ప్రదానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎన్‌వో నాగభూషణం, హెచ్ఎం సత్యరాజ్, అక్షర హైస్కూల్ కరస్పాండెంట్ పైడి మారుతి, పిడిలు లక్ష్మణ్, మంజుల ధరణి, సబుద్దీన్ మహేష్, ప్రేమ్‌సాగర్, మనోహర్ నరేష్, మండల ప్రజలు తదితరలు పాల్గొన్నారు.

## కనువిందు...హరివిల్లు

మానకొండూర్, ప్రభాతవార్త :



మండల పరిధిలోని అన్నారం గ్రామంలో గురువారం సాయంత్రం ఆకాశంలో మబ్బులతో చిరుజల్లుల వర్షం కురిసి, నాగుల గుట్టపై ఇంద్రధనస్సు రంగురంగులతో పచ్చటి పొలాలపై కనువిందుగా హరివిల్లు కనిపించడంతో యువత ఫోటోలు తీస్తూ పోస్టులు పెడుతున్నారు.

# ఎమ్మెల్యేను కలిసి ధన్యవాదాలు తెలిపిన ఇందిరానగర్ కాలనీవాసులు

**- రాష్ట్రంలోనే మొదటి ఎస్సీ గ్రామ పంచాయతీగా ఇందిరానగర్ కాలనీ**

**ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



బీర్‌పూర్ మండలం నరసింహులపల్లి గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామం ఇందిరానగర్ ప్రజలు నూతన గ్రామ పంచాయతీ ఏర్పాటుకు కృషి చేసిన సందర్భంగా గురువారం జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్‌ను కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోనే మొదటి నూతన ఎస్సీ గ్రామ పంచాయతీ ఏర్పాటు కావడం అభినందనీయమని బీర్‌పూర్ మండలంలో రోళ్లవాగు అభివృద్ధికి కృషిచేశానని, మండలానికి ప్రాథమిక హెల్త్ సెంటర్ అంబులెన్స్ కూడా మంజూరు చేయడం జరిగిందని అన్నారు. బీర్‌పూర్ మండలానికి తుంగూర్ గ్రామానికి కస్తూర్బా పాఠశాల మంజూరు అయిందని మండలంలో విద్య, వైద్యానికి, వ్యవసాయ అభివృద్ధికి కృషి, రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేసి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని గ్రామానికి ఎస్సీ సబ్‌ప్లాన్‌లో రహదారులు డ్రైన్‌లకు నిధులు మంజూరుచేస్తానని అన్నారు. నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణం కోసం సనైతం నిధులు మంజూరు చేస్తానని అణగారిన వర్గాల హక్కులకోసం వారి సంఘం అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కెడిసిసి జిల్లామెంబర్ ముప్పాళ్ల రాంచందర్‌రావు, మాజీ ఎంపిటిసిలు నారపాక రమరమేష్, సుషీన్, సతీష్, నారాయణ, రవి, సుధాకర్, రాజన్న, బోగ సత్తన్న, నర్సయ్య, పూడూరి రాజుకుమార్, రాజేంధర్, గంగన్న, దేవయ్య, సతీష్, నరేష్, రాజేశం, మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేటలో చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో కుంకుమ పూజలు

ఎండపల్లి,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలోని కొత్తపేట గ్రామంలో గురువారం రోజున గణేష్ నవరాత్రుల ఉత్సవంలో భాగంగా గణేష్ మండపాల వద్ద కుంకుమ పూజలు నిర్వహించారు. చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో గ్రామ మహిళలు కుంకుమార్చన పూజల్లో పాల్గొన్నారు. కొత్తపేట గ్రామ పంచాయతీ ఆవరణలోని శ్రీసీతారామాంజనేయ స్వామి దేవాలయంలో కొలువుదీరిన బొజ్జ గణపయ్య సన్నిదిలో సామూహిక కుంకుమార్చన కార్యక్రమం ఉదయం స్వామివారికి ప్రత్యేకమైన పూజలు అర్చనలు అభిషేకాలు నిర్వహించి, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కుంకుమార్చన పూజలో పాల్గొన్నారు. ప్రధాన ఆచార్యులు ఉట్లూరి గణేశాచార్యులు, వేదమంత్రాలతో మండపం మారుమోగింది. ఈ కార్యక్రమంలో రామాలయ చైర్మన్ అట్ల దామోదర్‌రెడ్డి, గురుస్వామి, బొమ్మర వేణిరాజేశం, రామాలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న సంతర్పణ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజావాణిలో ఫిర్యాదు మేరకు వెంగళాపూర్‌లో క్షేత్రస్థాయి పరిశీలన

గొల్లపల్లి,ప్రభాతవార్త :



గొల్లపల్లి మండలం వెంగళాపూర్ గ్రామ రైతులు జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదును అనుసరించి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో పరిశీలించిన సివిల్ సప్లై అధికారులు, గ్రామ పొలిమేరలో బాయిల్డ్ రైస్ నిర్మాణం చేయడానికి ప్రయత్నిస్తున్నారన్న సమాచారం మేరకు నిర్మాణానికి అనుమతులు ఇవ్వవద్దని, ఇవ్వాలని ఇరు వర్గాల రైతులు జగిత్యాల జిల్లా కేంద్రంలో సోమవారం జరిగిన ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కాగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సివిల్ సప్లై అధికారులు గురువారం నిర్మాణం జరిగేస్థలంతో పాటు, చుట్టు ప్రక్కల స్థలాలను పరిశీలన చేసి రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు తమ పట్టాదారు పాసుపుస్తకాలతో గ్రామ పంచాయతీ వద్దకు వచ్చి నిర్మాణం చేయడానికి అనుమతులు ఇవ్వవద్దని నిరసన తెలిపారు. రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

గొల్లపల్లి,ప్రభాతవార్త :

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని గొల్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నరేష్ అన్నారు. గొల్లపల్లి మండలం శ్రీరాములపల్లిలో నిర్వహించిన వైద్య శిబిరంలో 110 మంది గ్రామస్తులను పరిక్షించి మందులు అందజేశారు. 16 మందికి డెంగ్యూ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఎవరికీ పాజిటివ్ రాలేదని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేష్ మాట్లాడుతూ ఇంటి చుట్టు పరిసరాలలో నీరు నిల్వలు లేకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు గ్రామస్తులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## వైద్య సేవలు అందించే విషయంలో రాజీపడేది ఉండదు

**- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

ధర్మపురి,ప్రభాతవార్త :



ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే విషయంలో రాజీపడేది ఉండదని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ప్రభుత్వం పక్షాన స్థానిక బ్రాహ్మణ సంఘ భవనంలో గురువారం ఏర్పాటు చేసిన మెగా ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గత సంవత్సరం కంటే ప్రస్తుతం సీజనల్ వ్యాధులతో పాటు డెంగ్యూ కేసులు ఎక్కువగా నమోదయ్యాయని ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. జ్వరాలతో బాధపడుతున్న వారందరికీ ఉచితంగా టెస్టులు వైద్య సేవలు మందులు అందించాలని ఉద్దేశ్యంతో ప్రభుత్వం తరపున మెగా క్యాంపును ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని, ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఆయన కోరారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం విషయంలో తగు సూచనలు పాటిస్తూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పారిశుద్ధ్యంపై మున్సిపల్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ, వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం ఆవిష్కరణ

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల మండలం రూరల్ గ్రామం సంగంపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నియోజకవర్గ ఇంచార్జీ డా. భోగ శ్రావణి గురువారం ఆవిష్కరించారు. చత్రపతి శివాజీ వీర సాహసాలు ఎంతోమందికి ఆదర్శమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నలువాల తిరుపతి, జిల్లా కోశాధికారి సుంకేట దశరథ్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఇట్నేని రమేష్, మాజీ సర్పంచ్ నల్లపు మీనయ్య, నేరెళ్ల శివకాంత్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకునికి పరామర్శ

పెగడపల్లి- ప్రభాతవార్త :



మండలంలోని ఐత్‌పల్లి గ్రామానికి చెందిన మండల యూత్ కాంగ్రెస్ నాయకులు బొమ్మగాని జితేంధర్ గౌడ్ ఆనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స తీసుకోవటంతో మండల కాంగ్రెస్ నాయకులు ఐత్‌పల్లిలో ఆతని గృహానికి వెళ్లి జితేందర్ గౌడ్‌ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను ఆడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు సంది మల్లారెడ్డి, తడగొండ రాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కడారి తిరుపతి, మాజీ సర్పంచ్ ఇస్లావత్ రవినాయక్, నాయకులు తడగొండ తిరుపతి, కుంచె రాజేంధర్, దీకొండ మహేంధర్, రాకేష్ గౌడ్, రామ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## బతికపల్లిలో వైద్యశిబిరం

పెగడపల్లి- ప్రభాతవార్త :



మండలంలోని బతికపల్లి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పెగడపల్లి అధ్వర్యంలో గురువారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్ రాకేష్ రోగులను వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాకేష్ మాట్లాడుతూ గత కొన్నిరోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు అంటువ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది శోభరాణి, వెంకటరమణ, సంధ్య, కేత లక్ష్మీ, ఆశ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం వితరణ

భీమారం,ప్రభాతవార్త :



ఇటీవలే భీమారం మండలం పసునూర్ గ్రామంలో పానుగంటి నడిపి గంగరాం మృతి చెందగా వారి దీనస్థితిని పసునూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు భీమారం మండల అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్‌రెడ్డికి చెప్పగా వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సూచన మేరకు మాజీ సర్పంచ్ మాలోత్ లచ్చనాయక్ ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యం వారి కుటుంబానికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు లింగమూర్తి మాజీ ఉపసర్పంచ్ బాసర రాజం, దాసరి లక్ష్మణ్, లింగంపెల్లి నర్సయ్య, దర్యానాయక్, అద్దినవేణి అజయ్, దాసరి శశిధర్, గంగారాం, హనుమంతు, కొండయ్య, జలేంధర్, అంజయ్య, శంకర్, రాజేష్, పానుగంటి రమేష్, చిన్న సాయిలు పాల్గొన్నారు.

## కళ్యాణ మహోత్సవానికి పట్టు వస్త్రాల సమర్పణ

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

శ్రీమహాశక్తి గణపతి ఆలయంలో నిర్వహించు కళ్యాణ మహోత్సవంనకు పట్టు వస్త్రములు సమర్పించు 9వ వార్డు జిడిగే రాము ఉమ వారి నివాసంలో కళ్యాణానికి మొదలు నిర్వహించు పూజ కార్యక్రమానికి హాజరైన మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్, వార్డుకౌన్సిలర్ శ్రీలతరాజారాం మోహన్ పాల్గొన్నారు.

# నిబంధనలకు అనుగుణంగా అనుమతి ఇవ్వాలి

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ**



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** నియమ నిబందనలకు అనుగుణంగా జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. గురువారం సమీకృత కార్యాలయంలో పరిశ్రమల అయా శాఖ అధికారులు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమల ఏర్పాటు ఇప్పటిదాక ఎన్ని దరఖాస్తులు వచ్చాయి అని అనుమతి కోసం ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయని వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ ఏడాది జనవరి నుంచి వివిధ రకాల పరిశ్రమలకు అనుమతి ఇచ్చామని జిఎం దృష్టికి ఇండస్ట్రీస్ గణేష్ రాం కలెక్టర్ వివరించారు. టీ ప్రైడ్ కింద సబ్సిడి రుణాలు మంజూరుకు ఎస్సిలు 36, ఎస్టిలు 17 దివ్యాంగులు 2 ఎంపిక కాగా వారికి ఈనెల 17వ తేదిన ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా అర్హత పత్రాలు పంపిణి చేయడం జరుగుతుందని తెలిపారు. విశ్వ కర్మ పథకం పై సమీక్షించారు. ఈ సమావేశంలో ఇండ్రస్టిస్ ఏడి భారతి, డిస్ట్రిక్ ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్, మల్లికార్జున్, డిటివో లక్ష్మన్, జిల్లా ఇరిగేషన్ అధికారి అమరేందర్ రెడ్డి, సెస్ ఎండి రవీందర్ ఎస్సి కార్పొరేషన్ ఈడి స్వప్న, డిటిసిపిఓ అన్సార్, లేబర్ ఆఫీసర్ నజీర్ అహ్మద్, డిటిడివో జనార్దన్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో నిమజ్జన ఉత్సవాలను నిర్వహించుకోవాలి





**- 16న వినాయక నిమజ్జనం**


**- నిమజ్జన ప్రాంతాన్ని పరిశీలించిన విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్, జిల్లా ఎస్పీ**

**వేములవాడ, ప్రభాతవార్త:** ప్రశాంత వాతావరణంలో వినాయక నిమ్మజన ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ నెల 16న వినాయక నిమజ్జన ఉత్సవాన్ని నిర్వహించనుండగా, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ గుడి చెరువులో చేస్తున్న ఏర్పాట్లను గురువారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ, ఎస్పీ అఖిల్ మహాజన్, ఆయా శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వం సమకారం ఉంటుందని స్పష్టం చేశారు. న్యాయస్థానం, పోలీస్ అధికారుల సూచనలు మండపాల నిర్వహకులు, యువత, ప్రజాప్రతినిధులు పాటించి, సహకరించాలని కోరారు. ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో చేసుకోవాలని పిలుపునిచ్చారు. పోలీస్ వాఖ నిబంధనల మేరకు రెండు సౌండ్ బాక్స్‌లు పెట్టుకోవాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మున్సిపల్, సెస్, మత్స్య, పోలీసు తదితర శాఖల ఆధ్వర్యంలో చేపట్టే ఏర్పాట్లపై చర్చించారు. కావాల్సిన క్రేన్స్, జెసిబిలు, విద్యుత్ దీపాలు, నీటి సదుపాయం కల్పించాలని కమిషనర్‌ను, సెస్ అధికారులు విగ్రహాలు వెళ్లే దారిలో విద్యుత్ తీగల ఎత్తు పెంచి ఇబ్బంది కలగకుండా చూడాలని ఆదేశించారు. అన్ని మండపాల నిర్వహకులు తప్పనిసరిగా నిర్ణీత సమయానికి తరలించి, సహకరించాలని కోరారు. మత్స్య శాఖ ఆధ్వర్యంలో సిబ్బందిని నియమించి, లైఫ్ జాకెట్లు సమకూర్చాలని, ఎక్సైజ్, అగ్ని మాపక శాఖలు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి, వైస్ చైర్మన్ బింగి మహేష్, వేములవాడ ఎఎస్పీ శేషాద్రిని రెడ్డి, ఆర్డీఓ రాజేశ్వర్, రాజరాజేశ్వర స్వావి దేవాలయం ఈవో వినోద్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సంపత్ రెడ్డి, తహశీల్దార్ మహేష్, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది తదితరులున్నారు.

# ప్రణాళికబద్ధంగా గణేష్ నిమజ్జనం ఏర్పాటు చేయాలి

**- అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్**

**- వినాయక నిమజ్జనం ఏర్పాట్లపై ఉత్సవ కమిటీ సభ్యులు, అధికారులతో సమీక్ష**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో గణేష్ నిమజ్జనం కార్యక్రమాన్ని ప్రణాళికబద్ధంగా నిర్వహించడానికి సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ జివి. శ్యాంప్రసాద్ లాల్ అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో వినాయక చవితి సందర్భంగా గణేష్ ఉత్సవాల నిర్వహణ, నిమజ్జన ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ జివి. శ్యాంప్రసాద్ లాల్ సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు, నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించడానికి పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి మున్సిపాలిటీ, మండల స్థాయిలో గణేష్ నిమజ్జనాల నిర్వహణపై పోలీస్, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు సమన్వయ సమావేశాలు నిర్వహించుకోవాలని సూచించారు. నిమజ్జనానికి పకడ్బందీ ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు. వినాయక నిమజ్జనానికి వినియోగించే వాహనాలను ముందస్తుగా రవాణా శాఖ అధికారి సర్టిఫై చేయాలని సూచించారు. జిల్లాలో సెప్టెంబర్ 16న వినాయక నిమజ్జనం జరుగుతుందని, ముఖ్యంగా పెద్దపల్లి పట్టణంలోని ఎల్లమ్మ చెరువు, గోదావరిఖని గోదావరి బ్రిడ్జి, మంథని, సుల్తానాబాద్ ప్రాంతాలలో ఎక్కువ సంఖ్యలో విగ్రహాలు వచ్చే నేపథ్యంలో ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ హనుమ నాయక్, ఎసిపిలు రమేష్, జి.కృష్ణ, జిల్లా అధికారులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

## ప్రభుత్వ విప్ ఫోన్ కాల్ ద్వారా తగ్గనున్న

# భీమారం మండల ప్రజల ప్రయాణ భారం

**భీమారం,ప్రభాతవార్త :** బుధవారం రోజున మన్నెగూడెం గ్రామానికి వచ్చిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు మన్నెగూడెం గ్రామస్తులు గుర్రాల బాట రోడ్డు పునరుద్ధరణ కోసం ఎమ్మెల్యేకు విన్నవించారు. అనంతరం ఎమ్మెల్యే సమస్యపై నరేష్‌రెడ్డిని ఆరాతీయగా తాను సర్పంచ్‌గా ఉన్నప్పుడు గుర్రాల బాట పునరుద్ధరణకై చేసిన కృషిని, రోడ్డు అందుబాటులోకి వస్తే జరగబోయే ఉపయోగాల్ని, భీమారం మండల ప్రజలకు తగ్గనున్న ప్రయాణభారాన్ని నరేష్‌రెడ్డి ఎమ్మెల్యేకు వివరించారు. తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే రోడ్డు పునరుద్ధరణ జరగాలంటే వరద కాలువపై మరో బ్రిడ్జి అవసరమని, దానికి కావాల్సిన చర్యలు తీసుకోవాలని అక్కడిక్కడే జిల్లా నీటిపారుదల అధికారులను ఫోన్ ద్వారా ఆదేశించారు. ఎమ్మెల్యే ఫోన్‌కు స్పందించిన నీటిపారుదల అధికారులు గురువారం రోజున మన్నెగూడెం గ్రామానికి వచ్చి గుర్రాల బాట మధ్యలో నుండి వెళ్లిన వరద కాలువని పరిశీలించారు. నీటిపారుదల ముఖ్య కార్యనిర్వాహక ఇంజనీర్ మాట్లాడుతూ ఈ పరిశీలన ద్వారా పాత రోడ్డు ఉందనే ప్రాథమిక అంచనాకి మేం వచ్చామని, మరింత స్పష్టత కోసం నక్షప్రతి అవసరమని దాని పరిశీలన తర్వాత బ్రిడ్జి నిర్మాణానికై ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామని వివరించారు. తక్షణమే సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేసిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సమస్య పూర్వపరాల్ని ఎమ్మెల్యేకు పూర్తిగా వివరించిన భీమారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్‌రెడ్డికి గ్రామస్తులు, మండల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నరేష్‌రెడ్డితో పాటు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు గంట గంగరాజాం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నర్సింగరావు, వడ్ల గంగాధర్, మహిపాల్‌రెడ్డి, యువజన నాయకులు ఎనుగంటి హరీష్, ఉమ్మడి రవి, స్థానిక గ్రామస్తులు, రైతులు యువకులు పాల్గొన్నారు.



# నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించాలి

**- అదనపు కలెక్టర్‌లు**



**కరీంనగర్,ప్రభాతవార్త:** గణేశుడి నిమజ్జన వేడుకలను ప్రశాంతంగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, రెవెన్యూ అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ అన్నారు. గురువారం మానకొండూర్, చింతకుంట, కొత్తపల్లి చెరువులను తలెత్తకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. వారి వెంట జిల్లా అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలి

**- అభివృద్ధి పనులకు శంకుస్థాపన డిప్యూటీ సిఎం, మంత్రులు**

**- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు**



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** ఈ నెల 14న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతోపాటు పలువురు మంత్రులు పెద్దపల్లి జిల్లాకు రానున్నారని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు తెలిపారు. ఉప ముఖ్యమంత్రి, మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ నెల 14న జూలపల్లి మండలం కాచాపూర్ గ్రామంలో 132/33 కెవి సబ్ స్టేషన్‌కు శంకుస్థాపన పెద్దపల్లి పట్టణంలో వ్యవసాయ మార్కెట్‌లో విద్యుత్ సబ్ స్టేషన్‌కు శంకుస్థాపన, పెద్దపల్లి ఎస్టీ కాలనీలో భూమి పూజ, రాఘవాపూర్, రంగాపూర్ గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు, పెద్దపల్లి ఆర్డీఓ కార్యాలయం ఆవరణలో అభివృద్ధి పనులకు, అమృత్ 2.0 కింద తాగునీటి పథకం, టియుఎఫ్ఐడిసి కింద అభివృద్ధి పనులకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతోపాటు పలువురు మంత్రులు శంకుస్థాపన చేపట్టనున్నారని, ఈ మేరకు గురువారం ఏర్పాట్లను ఎమ్మెల్యే అధికారులతో కలిసి పరిశీలించారు. పెద్దపల్లి జెండా చౌరస్తా వద్ద జరిగే పబ్లిక్ మీటింగ్‌లో వారు పాల్గొంటారని తెలిపారు. రానున్న రోజుల్లో జిల్లా మంత్రి శ్రీధర్‌బాబు సహకారంతో పెద్దపల్లి బైపాస్, బస్సు డిపో ఏర్పాటు చేస్తామని అన్నారు. మంత్రుల పర్యటన సందర్భంగా పట్టణంతోపాటు నియోజక వర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, మహిళలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఆర్డీఓ గంగారాం, విద్యుత్ అధికారి బొంకూరి సుదర్శన , పోలీసు అధికారులు, పలు శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలున్నారు.